

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 02, నవంబర్ 2025 16 పేజీలు



## పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




8లో...



# ముద్దయిన పత్తితో రైతన్న పరేషాన్

2 లో..

- కలిసి రాని తేమ నిబంధనలు పంట నష్టం
- అంచనా వేసిన అధికారులు
- ఆందోళనలో పత్తి రైతులు
- పరిహారం చెల్లించాలని పత్తి రైతుల డిమాండ్
- పెట్టుబడి కూడా పూడని పరిస్థితి

*నవంబర్ 1 ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

మొంథా తుఫాన్ పత్తి రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. అనుకోని పరిస్థితులు ఏర్పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక కారణంతో పత్తి రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఆరుగాలం కష్టించి పత్తి పంటను సాగు చేయగా తీరా చేతికి వచ్చే సమయానికి నీటిపాలవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి ఎంత ఎందుకు పనికిరాకుండా పోయిందని విలపిస్తున్నారు. పత్తి తడిసిపోవడంతో మద్దతు ధర కూడా వచ్చే పరిస్థితి లేదు. తడిసి ముద్దవ్వడంతో పత్తి రైతన్న పరేషాన్ లో పడిపోయారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పత్తి పంట ప్రాథమిక అంచనాలను అధికారులు సిద్ధం చేశారు. సూర్యాపేట జిల్లాలోని 175 గ్రామాలలో 10, 933 ఎకరాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఒక గ్రామంలో 10 ఎకరాలలో, నల్గొండ జిల్లాలో ని 310 గ్రామాలలో 25,919 ఎకరాలలో పత్తి పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

8లో...

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నవంబర్ 1 ప్రభాత వార్త తిప్పర్తి*

తిరిగి వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. శనివారం ఆమె తిప్పర్తి మండలం, చిన్న సూరారం గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం తేమశాతాన్ని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం కుప్పలను పరిశీలించారు.





14లో...

## బిడ్జి కింద నిలిచిన వర్షపు నీరు.. వాహనదారుల ఇబ్బంది !!

### చిట్యాల రైల్వే బ్రిడ్జి కింద నిలిచిన వర్షపు నీరు !!
### హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై
### భారీగా నిలిచిన వాహనాలు

*చిట్యాల రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త :*

తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా చిట్యాల రైల్వే బ్రిడ్జి కింద వరద నీరు భారీగా నిలిచిపోయింది. దీంతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. రైల్వే బ్రిడ్జి కింద వరద నీరు భారీగా చేరి నిలిచిపోయి చెరువును తలపిస్తోంది. జాతీయ రహదారిపై






# నరకానికి దారులు రహదారుణాలు

- అడుగడుగు నా గతుకులే
- ప్రయాణం.. భయానకం
- నిత్యం ప్రాణగండగ మారిన పల్లె రహదారులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- యాదాద్రి జిల్లాలో పరమ చెత్తగా మారిన రహదారులు
- రహదారుల దుస్థితి.. ప్రజల శాపం!

2 లో..



*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

యాదాద్రిభువనగిరి జిల్లా పల్లెల రహదారుల పరిస్థితి రోజురోజుకూ దారుణంగా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి అడుగు ప్రమాదకరంగా మారిపోయింది. పగుళ్లు, గుంతలు, మట్టి, నీటి కుంటలతో నిండిపోయిన ఈ రోడ్లు నరకయాతనను తలపిస్తున్నాయి.

# ముద్దయిన పత్తితో రైతన్న పరేషాన్

(ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మొంథా తుఫాన్ పత్తి రైతులను తీవ్రంగా దెబ్బతీసింది. అనుకోని పరిస్థితులు ఏర్పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక కారణంతో పత్తి రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఆరుగాలం కష్టించి పత్తి పంటను సాగు చేయగా తీరా చేతికి వచ్చే సమయానికి నీటిపాలవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి ఎంత ఎందుకు పనికిరాకుండా పోయిందని విలపిస్తున్నారు. పత్తి తడిసిపోవడంతో మద్దతు ధర కూడా వచ్చే పరిస్థితి లేదు. తడిసి ముద్దవ్వడంతో పత్తి రైతన్న పరేషాన్ లో పడిపోయారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన పత్తి పంట ప్రాథమిక అంచనాలను అధికారులు సిద్ధం చేశారు. సూర్యాపేట జిల్లాలోని 175 గ్రామాలలో 10, 933 ఎకరాలలో, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఒక గ్రామంలో 10 ఎకరాలలో, నల్గొండ జిల్లాలో ని 310 గ్రామాలలో 25,919 ఎకరాలలో పత్తి పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. పత్తి కాయలు నేలరాలి మొలకెత్తుతున్నాయి. చెట్లపై ఉన్నది నల్లబడుతుందని ఆవేదన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వము క్వింటాకు రూ.8,100 మద్దతు ధర నిర్ణయించినా తేమ నిబంధనలు అడ్డంకిగా మారాయి. 8 నుండి 12 శాతం లోపు తేమవుండాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు ఇబ్బందిగా మారింది. వర్షాలకు పత్తి అత్యధికంగా తడిసిపోవడంతో తేమ శాతం పెరిగింది. దీంతో మద్దతు ధర వచ్చే పరిస్థితి లేదు. కోసిన పత్తి తడవగా కొన్ని ప్రాంతాల్లో చెట్ల మీదనే పత్తి తడిసిపోయి ఉపయోగం లేకుండా పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లాలో 92,588 ఎకరాలలో పత్తి సాగు చేయగా, నల్లగొండ జిల్లాలో 5,68,778 ఎకరాలలో సాగు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,21,009 ఎకరాలలో సాగు చేశారు. ఆరుగాలం కష్టించి సాగు చేసిన పంట నీటిపాలు కావడం రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. క్యూ లైన్ లో నిలబడి ఎరువులను కొనుగోలు చేసుకున్నారు. పత్తి సాగుకు అధిక దిగుబడి సాధనకు నాన కష్టాలు పడ్డారు. తెగుళ్ల సోకితే మందులను పిచికారి చేసి నివారణ చర్యలు తీసుకున్నారు. పెట్టుబడి పెరిగినప్పటికీ వెనకాడ లేదు. పంటలను పసిపిల్లలను కాపాడినట్లుగా కాపాడుకుంటూ వచ్చారు. చివరికి తుఫాను చావు దెబ్బతీసిందని రైతులు వాపోతున్నారు. మొదట్లో వర్షాలు లేక విత్తనాలు మొలకెత్తక తిరిగి అచ్చుతోలి ఖర్చు భరించారు. తర్వాత పరిస్థితులు అనుకూలించడంతో ఆశించిన దిగుబడి పొందవచ్చు అని రైతులు సంతోషపడ్డారు. కానీ అనుకోకుండా మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టం జరిగింది. ఒక్కొక్క చెట్టుకు 50 పత్తి కాయలు వస్తాయని ఆశించగా కేవలము 20 కాయలు మాత్రమే వచ్చాయి. కూలీలు దొరకకపోవడంతో ఆంధ్ర ప్రాంతం నుంచి కూలీలను పిలిపించుకొని పత్తి కోయించారు. అధిక కూలి ఇచ్చి పత్తి కోయించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు. ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశించగా 3 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదంటున్నారు. జూలై నుంచి వర్షాలు కురుస్తుండటంతో పత్తి తడిసి ముద్దవుతుంది. ఎకరానికి 35 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదు. కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఒకవైపు తేమశాతం వెంటాడుతుండగా మరోవైపు కపాస్ కిసాన్ యాప్ రైతులకు ఇబ్బందులను కలిగిస్తుంది. అవగాహన లేకపోవడం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తడం రైతులకు సమస్యగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 23 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో ఆరు పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. యాప్ లో వివరాలను నమోదు చేస్తేనే పత్తి కొనుగోలు చేస్తారు. లేని పక్షంలో మధ్య దళారీలకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనాప్పటికీ ఈ సంవత్సరము తుఫాన్ ప్రభావము, అధిక వర్షాలు పత్తి రైతులను కోలుకోకుండా చేశాయి. ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని పత్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు. వివిధ పార్టీల నాయకులు కూడా పత్తి రైతులకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు.

# ప్రజల్లో జాతీయ ఐక్యతా స్ఫూర్తి నింపడమే లక్ష్యం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, ఖిరాష్ట్రీయ ఏక్తా దివస్ఖి (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల ఖిరన్ ఫర్ యూనిటీఖి కార్యక్రమం విజయవంతమైంది.జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ , భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. భిన్నత్వంలో ఏకత్వం మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఖిరన్ ఫర్ యూనిటీఖి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తి, దేశభక్తి వెల్లివిరిశాయని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత , కాళోజీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్ , దాశరథి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ హాజరయ్యారు.

# రహదారుణాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

యాదాద్రిభువనగిరి జిల్లా పల్లెల రహదారుల పరిస్థితి రోజురోజుకూ దారుణంగా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి అడుగు ప్రమాదకరంగా మారిపోయింది. పగుళ్లు, గుంతలు, మట్టి, నీటి కుంటలతో నిండిపోయిన ఈ రోడ్లు నరకయాతనను తలపిస్తున్నాయి.ప్రయాణం కష్టసాధ్యంగా మారి ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటు కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి జిల్లాలోని కొన్ని మండలాల్లో నెలకొన్నది.వాహనదారులు రహదారులపై ప్రయాణించడం కష్టతరంగా మారింది. వర్షాలు పడితే పరిస్థితి మరింత దారుణం. మోటార్ సైకిళ్లపై వెళ్తున్న వారు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. అడుగు తీసి అడుగు వేయాలంతా పరమ చెత్తగా రోడ్లు తయారవడంతో నిత్యం ప్రాణగండం నడవ ప్రయాణం చేయాల్సి దుస్థితి. కాగితాల మీదనే నిధులు మంజూరు అవుతున్నాయే తప్ప పనులు మాత్రం ఆశించిన స్థాయిలో ముందుకు జరగడం లేదు. ప్రధానంగా మోత్కూరు మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన మోత్కూరు రాయగిరి రోడ్డు మధ్యలో గల ఏడు కిలోమీటర్ల బీటీ రోడ్డు పరమచెత్తగా మారి ఏడేండ్లు గడిచిపోతున్న ఏడు కిలోమీటర్ల రోడ్డు పూర్తిస్థాయిలో మరమ్మతులు నోచుకోకుండా పోవడంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ ప్రయాణికులు కాలం వెళ్లదీస్తున్న పాలకుల మనసు మాత్రం కరగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినా, అధికార యంత్రాంగం స్పందించడం లేదు. ఎక్కడో పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడినా, అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తున్నారు.పల్లె రోడ్ల పరిస్థితి ఇలాగే ఉంటే, కనీసం అంబులెన్స్ కూడా సకాలంలో గ్రామాలకు చేరుకోలేక పోతుంది పాఠశాలలకు పిల్లలను పంపడమే కష్టమవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం తరచూ అభివృద్ధి హామీలు ఇస్తున్నా, ఈ రోడ్లు మాత్రం ఆ హామీలకు పూర్తి విరుద్ధంగా కనిపిస్తున్నాయి. యాదాద్రి జిల్లాలో రహదారుల పరిస్థితి ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడుతున్నదనే అనుమానం కలిగిస్తోంది.ప్రజల రోడ్లు కావు, అవి నరకానికి దారులు!" అని స్థానికులు ఆవేదనతో చెబుతున్నారు.అడుగడుగునాగుంతలే..యాదాద్రి భువనగిరి జిల్లాలోని గుండాల మండలంలోని జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి వయా తుర్కల షాపురం మీదుగా పెద్దపడిశాల ,బండ కొత్తపెల్లి, దేవరుప్పుల వెళ్లే రోడ్డు ,గుండాల నుంచివయా నూనేగూడెం మీదిగాసూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు ,గుండాల సాయిబాబా గుడి నుంచి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వరకు,సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడగ మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు, సీతారాంపురం నుంచి వయా వెల్మజాల మీదిగా కొమ్మాయి పల్లి వెళ్లే రోడ్డు, రామన్నార నుంచి జామ చెట్ల బావి క్రాస్ రోడ్డు వరకు, మోత్కూరు వెళ్లే రోడ్డు జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి అంబాలకు వెళ్లే రోడ్డు మోకాల్లోతు గుంతలు ఏర్పడి కంకర తేలి అధ్వాంగా మారాయి. ఈ రహదారులపై ప్రయాణం చేయాలంటే ప్రజలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని కాలం వెళ్లదీయాల్సిందే. ప్రధానంగా తుర్కలశాపురం నుంచి వయా జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి మోత్కూర్ కు వెళ్లాలంటే పరమ చెత్తగా మారిన రోడ్డు మీద నుంచి ప్రయాణం చేయలేక గుండాల మీదు నుంచి తిరిగి పోవాల్సిన దుస్థితి నెలకొన్న రోడ్డును పక్కా రోడ్డుగా మార్చేందుకు అధికారులు దృష్టి సారించకపోతున్న తీరు పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు . అదే అడ్డగూడూరు మండలంలోని అడ్డగుడూరు నుంచి జానకిపురం వెళ్లే రోడ్డు సైతం అడుగడుగుకు గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మోటకొండూరు మండలంలోని కాటేపల్లి నుంచి దిల్వాల్ పూర్ నుంచి మార్చుకు వెళ్లే రోడ్డు సైతం కంకర తేలి అధ్వారంగా మారాయి. వలిగొండ మండలంలోని మందాపురం నుంచి అక్కంపల్లి నాతళ్లగూడెం రోడ్డుతో పాటు భువనగిరి నుంచి చిట్యాల వెళ్లే ప్రధాన రహదారి సైతం కంకర తేలి గుంతలు ఏర్పడి నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ప్రయాణికులు దుమ్మెత్తి పోస్తున్నారు .రాజాపేట మండలంలోని పొట్టి మర్రి నుంచి రఘునాధపురం ,నమిలే క్రాస్ రోడ్డు నుంచి నమిలే వరకు, బేగంపేట నుంచి చల్లూరు వరకు, కాషాగూడెం నుంచి మొల్ల గూడెం వరకు, రఘునాధపురం నుంచి దూది వెంకటాపురం తో పాటు మండల కేంద్రంలోని అంగడి బజార్ రోడ్డు సైతం కంకర తేలి గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు .ఆలేరు మండలంలోని కొలనుపాక నుంచి సిద్దిపేట వెళ్లే రోడ్డు మధ్యలో గల లో లెవెల్ బ్రిడ్జి కుంగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . దీంతో తరచూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న పక్కా మరమ్మతులు చేపట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వెళ్లే రోడ్డు నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది ఈ దారిలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం .ఏళ్ల తరబడి నుంచి బ్రిడ్జి నిర్మాణం పనులు నతనడకగా సాగుతుండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. బొమ్మల రామ్మార మండలంలోని తిరుమల పురం వెళ్లే రోడ్డు, రామన్నపేట మండలంలోని దుబ్బాక వెళ్లేరోడ్డు, పోచంపల్లి మండలంలోని గౌస్ కొండా నుంచి పెద్ద రావులపల్లి, భీమనపల్లి నుంచి జిబ్లక్ వెళ్లే రోడ్డుతో పాటు వంకమామిడి వెళ్లే రోడ్డు సైతం కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి తరచూ రోడ్డు ప్రమాదాలు గురవుతున్న అటువైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోయే నా తుడే కరువయ్యారని పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు గ్రామాల్లోని మట్టి రోడ్లన్నీ.కష్టాల కుండలా మారాయి. చిన్న వర్షం పడినా రహదారులు చెరువుల్లా మారిపోతున్నాయి. మట్టి, గుంతలు, నీటి మడుగులు ప్రజలకు శాపంగా మారాయి. పొడికాలంలో దుమ్ము మబ్బులు కమ్ముకొని ఊపిరాడనంత దుస్థితి. మోత్కూరు మండల కేంద్రం నుంచి వయా రాజన్న గూడెం తుక్కాపురం గ్రామాల మధ్య గల ఏడు కిలోమీటర్ల రోడ్డు అడుగు తీసి అడుగు వేయలేనంత పరమ చెత్తగా తయారవడంతో పాటు నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ఈ రోడ్డుపైన రాష్ట్రస్థాయిలోని ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి ఉన్నత అధికారులు నిత్యం ప్రయాణాలు చేస్తున్న రోడ్డు రూపురేఖలు మాత్రం మారకపోతున్న తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. జిల్లాలోని కొన్ని రోడ్లు ఈ కొద్దిపాటి వర్షం వచ్చిన బురద పొలాలను తలపిస్తున్నాయి.ప్రాణాలకు ముప్పు..రోడ్ల దుస్థితి కారణంగా ఇటీవల గుండాల సమీపంలో ఒక బైక్ ప్రమాదం జరిగి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అంబులెన్స్ రానంతవరకు ప్రజలే వారిని మట్టి రోడ్డు మీద మోసుకొని ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది. ప్రధానంగా గుండాల మండలంలోని ప్రధాన రోడ్లన్నీ అడుకో గొయ్యి ఏర్పడడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొన్న రోడ్ల మరమ్మతులకు ప్రత్యామ్నాచర్యలు చేపట్టడంలో సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారన్న ఆరోపణ లేకపోలేదు. ఇదే పరిస్థితి అడ్డగూడూరు, ఆత్మకూరు, రామన్నపేట ,మోటకొండూరు తదితర మండలాల్లో నెలకొన్నది.





# భర్త కొట్టడంతో భార్య మృతి

**కట్టంగూర్, నవంబర్ 1, ప్రభాతవార్త,**

భర్త చేతిలో తీవ్రంగా దెబ్బలు తిన్న భార్య మృతి చెందినది. ఈ ఘటన కట్టంగూర్ మండలం పరడ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటన సంబంధించి కట్టంగూరు పోలీసులు, మృతురాలి తల్లి తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన వేముల మారమ్మ శంకరయ్య(లేట్) దంపతుల మూడవ కూతురు సుమలత(30)ను పరడ గ్రామానికి చెందిన పరడ మహేష్ కు ఇచ్చి డిశంబర్ 6, 2024న వేములకొండ గుట్ట వద్ద వివాహం చేశారు. మహేష్ శనివారం ఉదయం తన అత్తగారైన మారమ్మకు, బంధువులకు ఫోన్ చేసి నీ కూతురిని దెబ్బలు కొట్టడంతో చనిపోయిందని, వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లమని సమాచారం ఇచ్చి పరారయ్యాడు. దీంతో మృతురాలి తల్లి 100 నెంబర్కు ఫోన్ చేసి పోలీసులు సమాచారం ఇవ్వటంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ తరువాత మృతురాలి తల్లి తన బంధువులతో కలిసి పరడ గ్రామానికి వచ్చింది. మృతురాలి శరీరంపై తీవ్ర గాయాలు, చెవిలో నుంచి రక్తం కారటం, మెడమీద పంటితో కొరికిన గాయాలు, వెన్నుపూస మీద బలంగా తగిలిన గాయాలు, కమిలిన గాయాలు ఉన్నట్లు తల్లి ఫిర్యాదులో పేర్కొంది. మృతురాలిపై ఉన్న బంగారు నగలను అల్లుడు తీసుకెళ్లినట్లు ఆమె తెలిపింది. మృతిరాలి భర్త పరడ మహేష్ వృత్తిరీత్యా లారీ డ్రైవర్. మృతురాలిని చంపేందుకు పక్కా ప్రణాళికతో కుట్ర పన్ని అన్నదమ్ములైన పరడ మహేష్, మురళి, గిరికి సహకరించిన తల్లితండ్రులు పరడ నర్సమ్మ, ఎల్లయ్యల పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మృతురాలి తల్లి వేముల మారమ్మ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కట్టంగూర్ ఎస్ఐ మునుగోటి రవిందర్ తెలిపారు.



# పుస్తకం పఠనం అలవరచుకోవాలి

**డా.బెల్లి యాదయ్య ప్రధాన ఆచార్యులు**
**ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్**

**శాలిగౌరారం. ప్రభాతవార్త. నవంబరు 01**

శాలిగౌరారం మండలం మాధవరం క లాన్ గ్రామంలో జరిగిన వట్టి కోట అల్వార్ స్వామి జయంతి కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అక్షరా స్యులతో పాటు చదువరుల సంఖ్య గణనీయంగా పెరగాలని, పాఠశాలల్లో కళాశాలల్లో పఠన మందిరాలు విద్యార్థులతో నిరంతరం కళకళలా డాలని, అధ్యాపకులు ప్రణాళికా బద్ధంగా వయోవర్గాలవారీగా పిల్లలతో పుస్తకాలు చదివించాలని, పఠనం అలవడిన విద్యార్థులేమేధావులుగా ఆలోచనాపరులుగా రూపొందు తారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. ఈరోజు ఖిమరో గ్రంథాలయ ఉద్యమ కమిటి తెలంగాణఖి ఆధ్వర్యంలో . తెలంగాణ వైతాళికుడుగా వట్టికోట ఆళ్వారు స్వామి దేశోద్ధారక గ్రంథమాల ద్వారా నడిపిన ఆ నాటి పఠనోద్యమం హైదరాబాద్ రాష్ట్ర విముక్తికి ఎంతగానో తోడ్పడిందని, చదివే అలవాటు పూర్తిగా కుంటుపడి, పిల్లలు యువత స్క్రీన్ టైం( మొబైల్) లోనే తలమునకలైనందున సాధారణ పరిజ్ఞానంతోపాటు సామాజిక మేధస్సు కొరవడి విద్యారంగం నిర్వీర్యమవుతున్నందున పిల్లలంతా వట్టికోట ఆళ్వారు స్వామి స్ఫూర్తితో ఖి పుస్తకం చదువు చదివించుఖి నినాదంతో ముందుకెళ్లాలని డా.బెల్లి యాదయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ఖి మరో గ్రంథాలయ ఉద్యమ కమిటిఖి కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ సమన్వయకర్తగా వ్యవహరించగా, ప్రముఖ కవి తెలంగాణ వాగ్గేయకారుడు అంబటి వెంకన్న, ఆళ్వారు స్వామి విగ్రహ నిర్మాణ కమిటి కన్వీనర్ మామిడి సర్వయ్య,టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశం,మాధవరం కలాన్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ప్రముఖ కథారచయిత డా.సాగర్ల సత్తయ్య, పిల్లల మర్రి పినవీరభద్ర గ్రంథాలయ వ్యవస్థాపకులు శీల అవిలేను, రచయితలు మోత్కూరు శ్రీనివాస్, మామిడి లింగస్వామి, బండారు శంకర్,సారంగి వెంకన్న,జెల్లిపోతుల మల్లయ్య , పలువురు ఉపాధ్యాయులు,గ్రామ పౌరులు, ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలి

**దాంపత్య జీవితాలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి విశేష కృషి చేయాలని జడ్జీల విజ్ఞప్తి**



**హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్01, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 15 న జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతం చేయా లని న్యాయవాదులు, పోలీస్ అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో న్యాయమూర్తులు విడివిడిగా సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి అధిక సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా న్యాయవాదులు పోలీస్ అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టి కృషితో పని చేసి లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రామిసరీ నోట్ లకు సంబంధించిన దావాలు, చెక్ బౌన్స్ లకు సంబంధించిన కేసులు, కుటుంబ వివాదాల కేసులు, దాంపత్య జీవితాలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి విశేష కృషి చేయాలని వారికి సూచించారు. అలాగే రాజీ పడదగిన అన్ని క్రిమినల్ కేసులు మరియు సివిల్ కేసులలో కక్షిదారులు స్నేహపూర్వక వాతావరణంలో రాజీ చేసుకునేందుకు వారికి అవగాహన కలిగించి వారిని చైతన్య పరచాలని సూచించారు. గతంలో లాగానే ఈనెల 15 న జరగనున్న లోక్ అదాలత్ లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా విస్తృతంగా కృషి చేసి హుజూర్ నగర్ ను ఉన్నత స్థాయిలో నిలపాలని న్యాయమూర్తులు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కొట్టు సురేష్, విజికే మూర్తి, రామినేని వెంకటేష్, లతీఫ్, శ్రీను నాయక్, మంత్రి ప్రగడ నరసింహారావు, నాగపాప, మామిడి వెంకయ్య, సిఐ చరమందరాజు, ఎస్సైలు రవీందర్ నాయక్, కోటేష్, ఏఎస్ఐ బలరాం రెడ్డి, కోర్టు కానిస్టేబుళ్ళు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది ,పారా లీగల్ వాలంటీర్లు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాలలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**మల్యాల , ప్రభాతవార్త** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆపరేషన్ సింధూరిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి శ్రేణులు శనివారం రాత్రి మల్యాల అంగడి బజార్లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు, ఈ కార్యక్రమంలో గుండేటి గంగారం, బొమ్మన పరమేశ్వర్ , పొన్నగంటి గౌతం, నక్క ఆనందం పాల్గొన్నారు

# పాఠశాల ఆటో పల్టీ విద్యార్థులకు గాయాలు

**నూతనకల్... నవంబర్ 01 ప్రభాతవార్త..**

అదుపుతప్పి ఆటో పల్టీ కొట్టి ముగ్గురు విద్యార్థులకు గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మద్దిరాల మండలం చౌళ్ల తండ నుంచి విద్యార్థులను మండల కేంద్రంలోని విజయ మేరి పాఠశాలకు తీసుకొని వస్తూ ఉండగా మండల కేంద్రంలో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ఎదురుగా వచ్చిన వ్యక్తిని తప్పించబోయి ఆటో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో పాఠశాలకు చెందిన ఆరోతరగతి విద్యార్థి లావుడ్యా యశ్వంత్ ఐదవ తరగతి విద్యార్థిని మనీషా తోపాటు మరో విద్యార్థికి గాయాలయ్యాయి. గాయపడిన విద్యార్థులకు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం పాఠశాల యాజమాన్యం 108 వాహనంలో సూర్యాపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# నేరాలు-దారుణాలు

# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**డిండి, నవంబర్ 1, ప్రభాతవార్త,**



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్సై బాలకృష్ణ వెల్ల డించారు. ఇందుకు సంబం ధించి ఎస్సై బాలకృష్ణ అందించిన వివరాల ప్రకారం శనివారం ద్బిడి వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్ లను ప్రతాప్ నగర్ వద్ద వాటికి పట్టుకొని వాటిని స్థానిక డిండి పోలీస్ స్టేషన్ కు తరలించి, వాటిపై కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**హుజూర్ నగర్ క్రైమ్, నవంబర్01, ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ని కోదాడ రోడ్ లో స్కూటీ కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పట్టణానికి చెందిన పశ్య రాంరెడ్డి (75) తన స్కూటీ పై కోదాడ రోడ్ లోని ఓ పెట్రోల్ బంకు కు వెళుతున్నాడు . ఈ క్రమం లో పెట్రోల్ బంక్ సమీపంలోని యు టర్న్ వద్ద మలుపు తిరుగుతుండగా కోదాడ నుంచి హుజూర్ నగర్ వైపు వస్తున్న కారు వేగంగా ఢీకొట్టడంతో రాంరెడ్డి కి తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108 కి సమాచారం అందించి హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందిస్తుండగా ఆరోగ్య పరిస్థితి విషమించి రాంరెడ్డి మృతి చెందాడు. ఈ ప్రమాదంలో కారు లోని ఎయిర్ బెలూన్లు తెరుచు కోవడంతో కారులోని వారికి స్వల్పగాయాలు అయ్యాయి. ప్రమాదంలో దెబ్బతిన్న వాహనాలను అక్కడినుంచి తరలిస్తున్న క్రమములో స్కూటీ సీటు లోంచి భారీ త్రాచు పాము బయటకు వచ్చి అక్కడున్న వారిని పరుగులు పెట్టించింది. మృతిని కుమారుడు పశ్య అనిల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ బలరామిరెడ్డి తెలిపారు.

# రెండు బైకులు ఢీ... వ్యక్తి మృతి

**కొండమల్లేపల్లి,1నవంబర్,ప్రభాతవార్త:**



బైక్పై వెళుతున్న వ్యక్తిని మరో బైకిస్ట్ వెనుకనుండి ఢీ కొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన కొండ మల్లేపల్లిలోని కొల్ ముంతల పాడు గేడ్ పెట్రోల్బంక్ సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండకు చెందిన రమావత్ మధు(25) కొండపల్లిలోని అపోలో ఫార్మసిలో పని చేస్తూ ఉన్నాడు.శుక్రవారం రాత్రి తన విధులు ముగించుకుని తిరిగి తన బైక్పై కొండమల్లేపల్లి నుండి తన స్వగ్రామం వెళుతుండగా,మార్గమధ్యలో కొల్ముంతలపాడు గేడ్ పెట్రోల్బంక్ సమీపంలో వెనకాలనుండి బైక్పై వస్తున్న వ్యక్తి అజాగ్రత్తగా,అతివేగంగా రమావత్ మధు బైక్ను ఢీ కొట్టగా,బైక్నుండి కిందపడిన మధుకు తీవ్ర గాయాలైనట్లు, వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు.మృతుని భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పశువుల లారీ పట్టివేత

**చౌటుప్పల్ నవంబర్ 1 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలో తంగడపల్లి క్రాస్ రోడ్ వద్ద శనివారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో లారీ నెంబర్ హెచ్ పి 38 హెచ్ 6095లో అక్రమంగా 50 పశువులను హైదరాబాదులోని బహదూర్పురకు తరలిస్తున్నారు. పట్టుబడిన పశువులు ఖమ్మం సంతాలు కొనుగోలు చేసి బహదూర్పురా తరలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ మేరకు లారీ డ్రైవర్ ఆరిఫ్ ఖాన్ అదుపు తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# నడిగూడెంలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్

**ఈనెల 6 నుంచి 8 వరకు నిర్వహణ ఏర్పాట్లను**
**పరిశీలించిన జోనల్ అధికారి అరుణ కుమారి**
**జోనల్ స్పోర్ట్స్ మీట్ పాల్గొంటున్న 9 పాఠశాలలు**

*నడిగూడెం, నవంబర్ 1, ప్రభాతవార్త :*

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఈనెల 6 నుండి 8 వరకు జరగనున్నాయి. ఈ మేరకు శనివారం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ అధికారి హెచ్. అరుణ కుమారి ఏర్పాట్లను పరిశీలించారు. ఆట స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాల నుండి 9 పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. నడిగూడెం, మఠంపల్లి, నిడమనూరు, కొండమల్లేపల్లి, నకిరేకల్, జీవి గూడెం, డిండి, కట్టంగూర్, సూర్యాపేట పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. శనివారము స్థానిక గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జోనల్ అధికారి అరుణ కుమారి





పాల్గొని మాట్లాడారు. స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీల సభ్యులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేటాయించిన బాధ్యతలను పాటిస్తూ వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈనెల 5 సాయంత్రం వరకు ఆయా పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు నడిగూడెం చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులకు తగిన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. పిడి, పీఈటీలు క్రీడల నిర్వహణలో నియమ , నిబంధనలు పాటిస్తూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్రీడలను నిర్వహించాలన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, రింగ్ బాల్, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆట స్థలాన్ని శుభ్రం చేసి వెంటనే కోర్టులను వేయాలన్నారు. క్రీడల నిర్వహణకు సంబంధించి, ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఒలు సిహెచ్ పద్మ,, శోభ రాణి, నడిగూడెం ప్రిన్సిపల్ చింతలపాటి వాణి , ప్రిన్సిపల్స్ సంధ్యారాణి, లలిత కుమారి, డి వెంకటేశ్వర్లు, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# పశువు సకాలంలో కట్టి ఈనితేనే లాభసాటి పశుపోషణ

*కోదాడ, నవంబర్1,ప్రభాతవార్త*

మండల పరిధిలోని అడ్లూరు గ్రామములో శ్రీ సత్య సాయి సేవా సమితి, పశు వైద్య, పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరాన్ని సూర్యాపేట జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డా. దాచేపల్లి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో ఇప్పుడు వ్యవసాయం కంటే పశుపోషణే నిరంతర ఆదాయానికి మార్గంగా మారిందని లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు రేటున్న పశువులను సైతం సాకుతున్న పశుపోషకులు పశువుల యాజమాన్యంలో మెళకువలు పాటించకుండా నిరక్ష ్యం వహిస్తే పూడ్చుకోలేని నష్టాలను భరించాల్సి వస్తుందన్నారు. గేదె లేదా ఆవు దూడను ఇచ్చిన 45 రోజులకు తిరిగి సూడి మోయాలని, అలా సంవత్సరం లో ఒక దూడ మరియు పాడి మాసాలు, పాడిలో పశువులు ఉంటేనే పశుపోషణ లాభసాటి అన్నారు. అలా



కాకుండా సూడి మోయడం ఆలస్యం అయినా కొద్ది పశువుకి ఒక్కంటికి నెలకి పన్నెండు వేల రూపాయల నష్టం వాటిల్లుతుందన్నారు. ట్రస్ట్ వారు అందించిన పశు ఔషధాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేసి , సకాలంలో పశువు కట్టకపోతే పశువైద్యులకి చూపించి చికిత్స చేయించాలని సూచించారు. సత్యసాయి బాబా వారి జన్మదిన సంబరాల్లో భాగంగా శ్రీ సత్య సేవా సమితి ట్రస్ట్ వారు మందులను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని, సేవా దృక్పథంతో వ్యయప్రయాసలకోర్చి పశుఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ట్రస్ట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ పి.పెంటయ్య శిబిరానికి హాజరైన పశువులను పరీక్షి ంచి గుర్తించిన లోపాలకు చికిత్సలు నిర్వహించారు. శిబిరంలో హాజరైన మొత్తం 125 పశువులు మరియు 206 గొర్రెలకు ఆరోగ్యానికి ఖనిజ లవణ మిశ్రమం, పాల దిగుబడికి కాల్షియం టానిక్ , తిన్న మేత అరిగి పశువులు ఎక్కువ శక్తితో ఎక్కువ దిగుబడి ఇవ్వడానికి లివర్ టానిక్, నట్టల నివారణ మందులు తదితరాలు అందించారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో కాపుగల్లు ప్రాథమిక పశువైద్య కేంద్రం పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా. సిరిపురపు సురేందర్, కోదాడ మండల పశువైద్యాధికారి డా. బి . మధు, సత్య సేవా సమితి సభ్యులు ఇరిగేషన్ నిని లక్ష్మారెడ్డి ,ఆంజనేయులు, శ్రీనివాస్ , రవితేజ, శాఖ సిబ్బంది ఖాన్, సాయికృష్ణ, నాంచారయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన



*చిలుకూరు, నవంబర్ 1, ప్రభాతవా*

మ్తండల కేంద్రంలోని హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద చిలుకూరు మండల ఎస్సై సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రతాప్ సింగ్ పాల్గొని మాట్లాడారు. ఈ పెట్రోల్ బంకు వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని వాహనదారులకు రోడ్డు భద్రత కమిటీ సభ్యులకు వివరించారు. గత మూడు సంవత్సరాల నుండి ఈ మూలమలుపు వద్ద పదికి పైగా ప్రమాదాలు జరిగాయని అందులో కొంతమంది మరణించడం జరిగిందని తెలిపారు. రోడ్డు దాటేటప్పుడు వాహనదారులు, ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండ అన్నపూర్ణ, సైదులు వెంకటయ్య, చంద్రశేఖర్, సైదమ్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నప్రసాద వితరణ



*మునగాల ,నవంబర్ 1, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణకు అయ్యప్పభక్తులకు ,పలువురు దాతలు సహకారం అందించినట్లు తెలిపారు. ఆలయంలో 41 రోజులపాటు మాలాధారణ సభ్యులకు ప్రతి ఒక్కరికి మధ్యాహ్న సమయంలో అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు గురుస్వామి శ్రీనివాస్ తెలిపారు. మండలం లో మాలదరణ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.




## వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

*చిలుకూరు, నవంబర్ 1, ప్రభాతవా*



కోదాడ, హుజూర్నగర్ ప్రాంతాల ప్రజలు యశోద ట్రస్టు హాస్పిటల్ చిలుకూరు వైద్య సేవలను స ద్వి ని యో గ ం చేసుకోవాలని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన యశోద ట్రస్టు ఆస్పటల్ వారు ప్రారంభించి మాట్లాడారుప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని నిర్వాహకులకు వారు సూచించారు. పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతంలో హాస్పటల్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యశోద ట్రస్టు హాస్పిటల్ నిర్వహకులు కాసాని అశోకు, ఉపేందర్, ఎంపీడీవో గిరిబాబు, ఎంపీవో మొక్కపాటి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆకాశ దీపోత్సవం

*నడిగూడెం, నవంబర్ 1, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం ఆకాశదీపోత్సవ కార్యక్రమం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధ్వజస్తంభానికి తాడుతో గిన్నెలను కట్టి అందులో నూనె పోసి భక్తులను వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్తీక మాసం ముగిసేంతవరకు ప్రతిరోజు ఆకాశ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. రత్నవరం, సిరిపురం శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో కూడా ఆకాశ దీపోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రులవుతున్నారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## దళిత ఆత్మగౌరవ ప్రదర్శనకు తరలిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు

*చిలుకూరు, నవంబర్ 1, ప్రభాతవా*



ప్తద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పి లు పు మే ర కు చి లు కూ రు మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ శ్రేణులు హైదరాబాదులో తలపెట్టి( ర్యాలీ) ప్రదర్శనకు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పొంగు సూరిబాబు లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆర్ గవాయి పై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సిద్దిల శ్రీను, మేరీగ రామారావు, మైనార్టీ నాయకులు షేక్ మోలానా, వడ్డేపల్లి వీరబాబు, మల్లెపంగు అశోక్ ముదిగొండ చిరంజీవి తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*మునగాల,నవంబర్1, ప్రభాతవార్త :*

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై జరిగిన దాడిని



ఖండిస్తూ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ, పిలుపు మేరకు శనివారం మండ లం నుంచి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు భారీ సంఖ్యలో హైదరాబాద్ తరలి వెళ్లారు. గావాయి పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనిడిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈకార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ, లంజపల్లి శ్రీను, మేరుగ వెంకటేశ్వర్లు, కర్నే వెంకట నరసయ్య,నాయకులు కత్తి వెంకటేశ్వర్లు, కరుణాకర్, సాయిరాం,వెంకటేశ్వర్లు, గురు స్వామి,ముత్యాలు, జగదీష్, గణేష్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ ఓంకారేశ్వరి దేవి శ్రీ దుర్గా దేవి శిఖర ప్రతిష్ట మహోత్సవము




నిడమనూరు ప్రభాతవా నవంబర్1

మండలం లోని ఊట్కూర్ గ్రామంలో శ్రీ ఓంకారేశ్వరి దేవి( శ్రీ శక్తి స్వరూపిణి ) శ్రీ కనకదుర్గ మాత శిఖర ప్రతిష్ట మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఊట్కూరు గ్రామ ఆలయ దాత మే రెడ్డి రమాదేవి సత్యనారాయణ రెడ్డి దంపతులు పూజలు ప్రతిష్టలు హోమాలు ఘనంగా జరిపించి నూతన కనక దుర్గాదేవి విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టించారు. శ్రీ దుర్గ శిఖర ప్రతిష్ట మహోత్సవానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి పూజలలో పాల్గొన్నారు. అనంతరం మా అన్నదానం కార్యక్రమం జరిగినది అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . సాయంత్రం అమ్మవారిని ఘనంగా ఊరేగింపు జరిగింది . ఈ కార్యక్రమంలోమాజీ ఆఫ్కాఫ్ చైర్మన్ ఎడవల్లి విజేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దిలీప్ కుమార్ రెడ్డి తిరుమల నాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, మే రెడ్డి వెంకట్ రాహుల్ రెడ్డి, ఊట్కూరు మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కేశ బోయిన జానయ్య గౌడ్ స్వామి, బత్తిని సతీష్, భువనగిరి విజయకుమార్, బత్తిని గిరి, ఉపేందర్, చామల సురేందర్ రెడ్డి, నాతి శ్రీనివాస్, భువనగిరి అజయ్ కుమార్, డాక్టర్ కాశీనాథ్, మంగినపల్లి వెంకటయ్య, అంజయ్యపాతన బోయిన పాపమ్మ, ఎలిజాల. జానయ్య, కోడుమూరు వెంకటరెడ్డి వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో జెన్కో సిఎండి హరీష్



యాదగిరిగుట్ట, నవంబరు 1, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామి వారిని శనివారం తెలంగాణ రాష్ట్ర జెన్కో సిఎండి హరీష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానాలయంలోని శ్రీ స్వామి అమ్మవార్ల కు అష్టోత్తర పూజలు నిర్వహించినానంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి లక్ష పుష్పార్చ న



యాదగిరిగుట్ట, నవంబరు 1, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారికి ఏకాదశి సందర్భంగా శనివారం లక్ష పుష్పార్చన గావించారు. ప్రధాన ఆలయంలోని ఆలయ ముఖం మండపంలోని సువర్ణ పుష్పార్చన మూర్తులకు ప్రధానార్చక స్వాములు అర్చక బృందం వివిధ పుష్పాలతో మంత్రోచ్చారణలు చేస్తూ స్వామివారిని అభిషేకించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ స్వామివారి దేవస్థానానికి శనివారం ఒకరోజు ఆదాయం 39 లక్షల 50వేల 375 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు చెప్పారు.

## లాడ్జిలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు.

యాదగిరిగుట్ట, నవంబర్, 01,ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని యాదగిరిగుట్ట టౌన్ లో గల పలు లాడ్జిలను శనివారం పోలీసులు అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్ నుంచి ఇచ్చిన నోటీసులో వున్న నిబంధనలను లాడ్జి యాజమాన్యం పాటిస్తుందా లేదా,గదులు తీసుకున్న యాత్రికుల యొక్క ఆధార్ కార్డులు తీసుకుంటున్నారా లేదా, మైనార్స్ కి ఏట్టిపరిస్థితులోనూ గదులు ఇవొద్దు అని ఇచ్చిన యెడల లాడ్జి సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేస్తాము అని హెచ్చరించారు.ఈ తనిఖీలో స్ఐ లు కృష్ణస్వామి, రూప, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ అనాధ ఆశ్రమంలో విహాస్ దుర్గ పుట్టిన రోజు వేడుకలు



పెద్దవూర నవంబరు 1 ప్రభాత వార్త

చలకుర్తి గ్రామానికి చెందిన పాతనబోయిన సంతోష్ కుమార్ కుమారుడు , మార్షల్ ఆర్ట్స్ నేషనల్ ప్లేయర్ , అంతర్జాతీయ బంగారు పతకాల విజేత , గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ పాతనబోయిన విహాస్ దుర్గ తన పుట్టినరోజు వేడుకలను అట్టహాసాలకు దూరంగా ఎల్ బి నగర్ ప్రాంతంలోని ఆదరణ అనాథ ఆశ్రమంలో 250 మంది అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన రోజు వేడుకలు అనగానే పార్టీలు, రెస్టారెంట్ లు అంటూ వేలకు వేలు ఖర్చుపెట్టి చేసుకోవడం కన్నా తల్లితండ్రులు లేని నిరాదరణకు గురైన చిన్నారుల మధ్య తన కుమారుని పుట్టిన రోజు జరుపుకోవడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు సెలబ్రేషన్స్ పేరుతో డబ్బును వృథాగా ఖర్చుపెట్టడం కన్నా ఇలాంటి వారికి ఒక్కపూటైన భోజనం పెట్టి కడుపు నింపి వారి కళ్లలో ఆనందాన్ని చూడాలని ప్రతిఒక్కరు ఈ విధంగా అలవాటుగా మార్చుకోవాలని కోరారు .

## సతీష్ గౌడ్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 1:

అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన కాట్నం సతీష్ గౌడ్ ఇటీవల మృతి చెందగా నాగార్జునసాగర్ నియోజకవర్గ బిజెపి నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ శనివారం సతీష్ గౌడ్ కుమార్తె హిమశ్రీ పేరు మీద లక్ష రూపాయలను డిపాజిట్ చేశారు. తండ్రిని కోల్పోయిన కుటుంబానికి మానసికంగా, ఆర్థికంగా తోడుగా ఉండడం కర్తవ్యం గా భావిస్తున్నాన ని అన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో పాలెం గ్రామ మాజీ సర్పంచ్ లు బిల్లికంటి శ్రీనివాస్, జక్కల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పగిల్ల వెంకన్న, కత్తుల సోమయ్య, బిజెపి భూత్ అధ్యక్షుడు కాట్నం భాస్కర్, వీరోజు బ్రహ్మచారి, సత్యనారాయణ చారి, కాట్నం సైదులు, మాజీ వార్డు మెంబర్ కాట్నం యాదయ్య, మామిడి శంకర్, దారం సోమయ్య, కాట్నం లక్ష ృయ్య, జక్కల శ్రీను, జక్కల లింగయ్య, బిల్లికంటి రఘు, అనుముల కొండలు, జక్కల రమేష్, రమణయ్య, జానయ్య, శేఖర్, మన్నెం రంజిత్ యువసేన అధ్యక్షుడు కుంటిగొర్ల రాజశేఖర్, కడియం సైదులు, కాంసాని సతీష్, రాంబాబు, చల్లా మురళి, సోషల్ మీడియా తేల్కలపల్లి శ్రీను మరియు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



మోటకొండూర్, నవంబర్ 01, ప్రభాతవార్త:

మండలంలోని తెర్యాల గ్రామంలో ఎల్ ఎస్ ఎ మహేందర్ యాదవ్ పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు . పశువులకు ఉచితం గా గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలని పాడి రైతు లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఎ అనిత, గోపాలమిత్రలు వెంకటేష్, కుమారస్వామి వేణు, గొర్ల కాపరులు సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, రైతులు సామ లింగారెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, సిద్ధారెడ్డి, మరాఠీ శ్రీను, ఎస్ పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



పెద్దవూర నవంబరు 1 ప్రభాత వార్త

పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కె బషీర్ అన్నారు. మం డల పరిధిలోని జయరాం తండ గ్రామంలో సిపిఎం పార్టీ పెద్దవూర మండల నాయకుల బృందం శనివారం ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలు, రైతులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయినటువంటి రైతులకు ఎకరానికి రూ.50,000 చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని, పాక్షి కంగా నష్టపోయిన రైతులకు రూ. 25000 నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేతికొచ్చిన పంట నేలపాలయిందని, దుఃఖిస్తున్న రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాల న్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాత రైతే రాజు అని బిరుదులిచ్చిన ప్రభుత్వాలు ఇంతవరకు పెండింగ్లో ఉన్న రైతుబంధు బిల్లులు కూడా పడలేదన్నారూ. యాసింగి రైతుబంధు కూడా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. అదేవిధంగా ఆరుగాలం కష్టపడి పని చేస్తున్న రైతన్నలకు, అర్హులైన రైతులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్ కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు దూరపల్లి మల్లయ్య, దొబ్బే ఏడుకొండలు, రైతులు ఆర్ లక్ష ృ రాములు, శ్రీరాములు, బిచ్చాలు, లాలు, చందర్, బాలు, లచ్చు, రంగా పాల్గొన్నారు

## దాతల సేవలు అభినందనీయం




త్రిపురారం,నవంబరు 1. ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతలో భాగంగా ఆ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. శనివారం స్థానిక దు బ్బా క్వార్టర్స్ లోని ప్రాథమిక పాఠశాలలో హైదరాబాదుకు చెందిన “ఎస్ “ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 106 మంది విద్యార్థులకు పదివేల రూపాయల విలువచేసే నోట్ బుక్స్, ప్లేట్లు, నిఘంటువులు, టేబుల్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు ఎం ఎ బే గ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు దోహదం చేయడంతో పాటు గుణాత్మకమైన, నాణ్యమైన విద్యను పొందేందుకు ఉపకరిస్తుందన్నారు. దాతలు, ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలు సాధించిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండాలన్నారు. అనంతరం దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమా నాయక్, ఉపాధ్యాయులు వెంకట్రామ్, శివ శంకర్, రాం నర్స య్య, రమేష్ ఫౌండేషన్ సభ్యులు చక్రధర్, శ్రీనివాస్, సాయి తదితరులున్నారు

# పేదలకు.ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణి

**చండూరు,1నవంబర్,ప్రభాతవార్త:**

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒకొక్కరికి వెయ్యి రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులను పంపిణి చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు 2024జనవరి 1న ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ " కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో 23వనెల సరుకులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చండూరు మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ భగవంతుడు ఎవరికీ ప్రత్యక్షంగా కనపడడని, సహాయం చేసే వ్యక్తుల్లోనే భగవంతుడు ఉంటాడని అన్నారు.సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని,దానంచేసే గుణం చాలాతక్కువమందికి ఉంటుందని అన్నారు. శ్రీనివాసులు ఏదో ఒక నెల కాకుండా ప్రతినెల



1న 30మందికి నిత్యావసర సరుకులు పంపిణి చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. పని చేయడానికి శక్తిలేకుండా,కుమారులు, కూతుళ్లు సంతానంలేని ఒంటరి మహిళలే ఎక్కువమంది కనబడుతున్నారని,చిన్నవయసు లోనే ఇంతపెద్ద దయాగుణం కోడి శ్రీనివాసులుకు ఉండటం అభినందనీయమని అన్నారు. తల్లి గర్భంనుండి వచ్చేటప్పుడు ఏమి తీసుకురామని, మరణించినప్పుడు ఏమీ తీసుకుపోమని, ఆర్థికంగా ఉన్నవారు ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయాలన్నారు.గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ గత 23నెలలుగా 7 లక్షల రూపాయల



విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడంతోపాటు,ప్రభుత్వ పాఠశాలలో చదివే పేదవిద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను, వేసవికాలంలో చలివేంద్రాలు, చనిపోయిన పేదకుంటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ భార్గవ్,పులిపాటి రాధిక,కందుల కృష్ణయ్య,ఋషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## విద్యార్థులకు షూస్ పంపిణీ



**కొండమల్లేపల్లి,1నవంబర్,ప్రభాతవార్త:**

ధోనియాల గ్రామానికి చెందిన ఈరిగి విజయకృష్ణ స్వాతిల కుమార్తె జమీద మూడవ పుట్టినరోజు సందర్భంగా శనివారం చింతకుంట్ల కాంప్లెక్స్ పాఠశాలలో 40మంది విద్యార్థులకు షూస్‌ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సంజీవకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.అదేవిదంగా ఊరె శ్రీధర్ వారి కుమారుల పేరుమీద ప్రధానోపాద్యాయునికి చైర్ బహుకరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ కర్నాటి వెంకటేశ్వర్లు పాఠశాలకు వచ్చినప్పటినుండి పాఠశాలలో అన్ని రకాలుగా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు.విజయ్ కృష్ణ, శ్రీధర్‌లు విద్యార్థులకు సహకారం అందించడం అభినందనీయమని,బహుమతులు అందించడం విద్యార్థులకుఎంతో ప్రోత్సాకరంగా ఉంటుందని అన్నారు.దాతలసహకారం అభినందనీయవ న్నారు. అనంతరం ఆయన దాతలను శాలువాతో సన్మానించి,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీను,డి.శ్రీనివాస్,జి.ప్రవళిక,దాతలకుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయానికి ఆవు దూడను అందజేత

**హుజూర్ నగర్ రూరల్ ,నవంబర్ 01 ప్రభాతవార్త**



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీ న్ర నరసింహ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ఉన్న గోషాలకు నియోజకవర్గ పరిధిలోని మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మోర్తాల చిన వెంకటరెడ్డి, సాయమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు శేసిరెడ్డి దంపతులు శనివారంఆవు దూడను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీలక్ష్మణరావు,ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమార్ చార్యులు, శ్రీనివాస్ చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

## 2253 ఎకరాల వరి,95 ఎకరాల పత్తి పంటకు నష్టం





**నేరేడుచర్ల(పాలకవీడు)నవంబరు1**

ఇటీవల కురిసిన వర్షాలకు పాలకవీడు మండలంలో 2253 ఎకరాల వరి పంటకు, 95 ఎకరాల పత్తి పంటకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనా వేసినట్లు పాలకవీడు మండల ప్రత్యేక అధికారి శంకర్ తెలిపారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఆయన పాలకీడు మండలంలోని సజ్జాపురం రెవెన్యూ పరిధిలోపంట పొలాలను పరిశీలించి. బెట్ట తండాలో రైతులతో మాట్లాడిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టతీవ్రతను అంచవేశామని నివేదిన ఉన్నతాధికారులకు అందిస్తామని అన్నారు. అనంతరం పాలకీడులోని కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు, కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ సుజాత, వ్యవసాయ విస్తారనాధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 17,18 న జరిగే సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 1, ప్రభాత వార్త :**

సూర్యాపేట లో ఈనెల 17, 18 తేదీల్లో జరిగే సిఐటియు 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా షేక్ ముస్తఫా,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నగరికంటి అంజిని లు పిలుపునిచ్చారు. శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో మాట్లాడుతూ 17న భారీ ర్యాలీ తో ప్రారంభమయ్యే బహిరంగ సభ లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.సి ఎస్ సి హెల్త్ టెస్ట్ లను రద్దు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చే హెల్త్ స్కీమ్ లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ లకు కట్టబట్టే జీ ఓ12 ను సవరిం చాలన్నారు. భవన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథ కాలు అందించాలని కోరారు.,సహజ మరణానికి 5 లక్షల ఇవ్వాలనీ వారు కోరారు.

## కందాల సోయగాలు పుస్తకావిష్కరణ..

**హుజూర్ నగర్ రూరల్,నవంబర్ 01,ప్రభాతవా**



ప్రముఖ కవి శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు రచించిన సోమయాజుల కందాల సోయగాలు అనే పుస్తకాన్ని రిటైర్డ్ లెక్చరర్ మంత్రి ప్రగడ భరతారావు రావు శనివారం లింగగిరి గ్రామంలో ఆవిష్కరించారు. ావిశ్రాంత లెక్చరర్ సుందర రామయ్య పుస్తకాన్ని పరిచయం చేశారు. మహాభారతంలో మహాకవి తిక్కన్న రాసిన కందపద్యాలలోని గొప్పతనాన్ని రేఖా మాత్రంగా వివరించడం బాగుందన్నారు. రిటైర్డ్ లెక్చరర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తండ్రి రాసిన పద్యాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రచయిత పుప్పాల కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామం ఆదినుండి కళా సాహిత్య రంగాలతో విలసిల్లిందన్నారు.అనంతరం రచయితను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ శ్రీకాంత్,పుప్పాల మట్టయ్య, ఎంఏ.గఫ్ఫార్, కాసార్ల వెంకటేశ్వర్లు , హనుమంతరావు, రాఘవరావు, మధుమతి, అనుపమ,నూకపంగ వెంకయ్య, ఉమామహేశ్వరి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ అవగాహన గోడ పత్రిక ఆవిష్కరణ

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త :**

పట్టణంలోని పోలీస్ సర్కి ల్ కార్యాలయంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్



యూనిట్ ఆధ్వ ర్యంలో రూపొం దించిన బాలల హ క్కుల పరిరక్ష ణ అవగాహన గోడ పత్రికను సీఐ చరమం దరాజు శనివారం ఆవిష్క రిం చారు. సిఐ మా ట్లాడు తూ రాజ్యాంగం, చట్టాల ప్రకారం బాలలకు ఉన్న హక్కుల ను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పిల్లల సంరక్షణ బాల్యా వివాహాలు నిషేధం, చట్ట బద్ధమైన దత్తత తోనే పిల్లలను దత్తత తీసుకోవ డం పై అవగాహన కలిగి ఉండా లని కోరారు, మైనర్ పిల్లలపై లైంగిక వేధింపుల కు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటా యన్నారు. ఈ కార్యక్ర మంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ జిల్లా అధికారి రవి కుమార్ ఆఫీ సర్స్ నాగరాజు విద్యాసాగర్, నాగుల్ మీరా సోషల్ వర్కర్ సాయి, కేసు వర్క ర్ వంశీ పాల్గొ న్నారు.

## సిడిపిఓ వెంకటలక్ష్మి పదవి విరమణ

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త :**

ఐసిడిఎస్ సిడి పిఓగా పనిచేసిన రాయపూడి వెంకటలక్ష్మి మ్మ ఆత్మీయ పదవి విర మణ సన్మాన కార్యక్రమం శనివా రం హుజూర్ నగర్ లో నిర్వహిం చారు. ఐసిడిఎస్ ప్రాజెక్టులో వెంకటలక్ష్మి మ్మ 32 సంవత్సరాలు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ లో సేవలందించి పదవీ విర మణ పొందిన సందర్భంగా పలువురు ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. జిల్లా సంక్షే మ శాఖ అధికారి కే నరసింహా రావు మాట్లాడుతూ వెంకటలక్ష్మి మ్మ నీతి నిజాయి తీలతో పనిచేసి పేరు తెచ్చుకు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో వేణు హైదరాబాద్ సత్యనా రాయణ, సిడిపిఓ లు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## అన్ని దాన కన్నా అన్నదానం మిన్న

**ఖమ్మం అర్బన్, నవంబర్ 1(ప్రభాత వార్త)**



అన్ని దానాల కన్నా అన్నదాన మిన్న అని కోయిల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం 4వ డివిజన్ లో కలిసి ఉన్న శ్రీ స్వయంభు అభయ వెంకటేష్ స్వామి దేవస్థానంలో నిత్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత నెల 8 నుండి నవంబర్ 17 వరకు అయ్యప్ప మాల ధరించిన స్వాములకు నిత్యం ఏర్పాటు చేశారు. కాగా శనివారం కోయిల బుచ్చయ్య చౌదరి విజయలక్ష్మి మ్మ దంపతులు అన్నదానానికి 50,000 విరాళం అందించి అయ్యప్ప స్వాములకు స్వయంగా వడ్డించి వారి భక్తిని చాటుకున్నారు. బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. కార్తీక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మనసుకు సంతృప్తి కలిగిందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యు లు ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేయడం గొప్ప విషయం అని కొనియారు. గతంలో ఈ దంపతులు ఆలయం ముందు ఉన్న ద్వజస్తంభానికి రూ.15 లక్షలు విరాళం అందించే విషయం విదితమే. ఆలయ కమిటీ సభ్యులు కోయిల బుచ్చయ్య చౌదరి దంపతులకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేవంత్ వ్యాఖ్యలపై ఖమ్మంలో బీజేపీ ఆగ్రహం

**ఖమ్మం, నవంబర్ 01, ప్రభాత వార్త:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఖమ్మంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలు దేశద్రోహమేనని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు.ఖమ్మం నగరంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. భారత సైన్యాన్ని విమర్శిస్తూ మాట్లాడిన ముఖ్యమంత్రి వైఖరిని ఖండిస్తూ, అనంతరం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దేశద్రోహ వ్యాఖ్యలను ఖండించాలని, రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు నినదించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఆయన వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆరోపించారు.

## బుగ్గయ్య మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

చిట్యాల రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కొండ బుగ్గయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం విషయం తెలుసుకున్న ఆపార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నరసింహా గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి బుగ్గయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ దేశగోని మల్లమ్మ, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, పాల సంఘం డైరెక్టర్లు దేశగోని అండాలు, మేడగోని అంజయ్య, నాయకులు దేశగోని భిక్షమయ్య, అంశల సత్యనారాయణ, దేశగోని మల్లేష్, దేశగోని లింగస్వామి, పబ్బు గిరిప్రసాద్, అంశల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, గోలి సురేష్, దేశగోని మురళి, బైకానీ స్వామి తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలు, శిశు విక్రయాలపై అప్రమత్తంగా ఉండాలి

**సీడీపీవో వెంకటమ్మ**



**చిట్యాల రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త :** బాల్య వివాహాలు, శిశు విక్రయాలు, అక్రమ దత్తతలు జరగకుండా తమ పరిధిలో ఎప్పటికప్పుడు అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఐసీడీఎస్ సీడీపీవో వెంకటమ్మ అన్నారు. చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు లింగవివక్ష, బాల్యవివాహాలు, శిశువిక్రయాలు, చట్టబద్ధమైన దత్తత ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శిశువును అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలు కావాలనుకున్న ఎవరైనా సరే చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు చేసిన వారు చట్టప్రకారం శిక్షార్హులని, 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం జరగాలని సూచించారు. భ్రూణహత్యలు అరికట్టాలని, ప్రతి పుట్టుక విలువైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యమ్మ, రజిత, ఆశా వర్కర్లు సంధ్య, సుజాతతో పాటు గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## చేతులు కలిపారు... చేయూత అందించారు..

**అనారోగ్యంతో మరణించిన తోటి స్నేహితురాలికి రూ. 70వేల ఆర్థిక సహాయం**



**డిండి, నవంబర్ 1, ప్రభాతవార్త,** చేతులు కలిపి...తోటి స్నేహితురాలికి 10వ తరగతి స్నేహితులు కలిసి చేయూత అందించారు. వివరాల్లోకి వెళితే డిండి మండలం కమేపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 20052006 లో జటమోని అనిత విద్యను అభ్యసించింది. ఇటీవల అనిత అనా రోగ్యంతో మరణించడం జరిగింది. అనిత పిల్లలకి రూ.70000 తోటి క్లాస్ మెంట్స్ అందరూ కలిసి అందించారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వీరిని పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## ఐజీఎన్ఓయూ టీచర్స్ యూనియన్ ఎన్నికల్లో డా. వీరమల్ల శ్రీశైలం గౌడ్ విజయం

**విద్యార్థి నాయకుడి నుంచి ప్రొఫెసర్ నాయకుడిగా శ్రీశైలం**



**చిట్యాల రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త :** ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఐజీఎన్ఓయూ) టీచర్స్ యూనియన్ ఎన్నికల్లో చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వీరమల్ల శ్రీశైలం గౌడ్ కార్యనిర్వాహక సభ్యుడిగా విజయం సాధించారు. శనివారం జరిగిన ఎన్నికల్లో సమీప ప్రత్యర్థిపై ఆయన 150 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడే తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన శ్రీశైలం, ఆ సమయంలో ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడుగా పనిచేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారు. వెలిమినేడు గ్రామ పరిసరాల్లో కాలుష్యాన్ని వ్యాపింపజేస్తున్న రసాయన పరిశ్రమల వ్యతిరేకంగా ప్రజలతో కలిసి ఉద్యమించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణం, విద్యా సంస్కరణలు, యూనివర్సిటీ ప్రొఫెసర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రొఫెసర్స్ మార్గం అభివృద్ధి ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందన్నారు. గెలుపొందిన శ్రీశైలంను ఐజీఎన్ఓయూ ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు, స్నేహితులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చందు కుటుంబాన్ని పరామర్శించి.. ఆర్థిక సాయం అందించి

చిట్యాల రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు రుద్రారపు చందు ఇటీవల గడ్డి మందు తాగి మృతి



చెందగా శనివారం ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి చందు చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. చందు అకాల మరణం తనను ఎంతో బాధకు గురిచేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మృతుడి తల్లిదండ్రులకు ఆర్థిక సాయాన్ని అందించి, భవిష్యత్తులో అన్నివిధాలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, నాయకులు రుద్రారపు శ్రీను, మామిడి నగేష్, రుద్రారపు లక్ష్మణ్, నీలకంఠం లింగస్వామి, నాగంపల్లి కిషోర్, కొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైమున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్

నకిరేకల్. ప్రభాతవార్త. నవంబర్0 1

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల మెరుగు నాగరాజు నూతన గృహములో గృహప్రవేశం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ వారి స్వాగత సత్కారాలు స్వీకరించి తీర్థ ప్రసాదాలు తీసుకొని రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాసారపు లక్ష్మీ వెంకన్న కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ వెంకన్న గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న శిగ శ్రీను తదితరులు పాల్గొన్నారు






## ఘనంగా ఏకాదశి హోమం

కట్టంగూర్, నవంబర్ 1, ప్రభాతవార్త,



లోక కళ్యాణార్థం స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో తృతీయ ఏకాదశి మహాయజ్ఞం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ, రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం యజ్ఞ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా కార్తీక మాసం మహిళలు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కొంపెల్లి లక్ష్మయ్య, మంగమ్మ దంపతులు, రెడ్డిపల్లి వెంకటమ్మ, కొత్త శోభ, కడవేరు కృష్ణవేణి, గుడిపాటి పద్మ, ఇల్లందుల మణెమ్మ, చెవుగోని లక్ష్మి, దోరేపల్లి పద్మ,పోగుల పూలమ్మ, జెల్లా ఇందిరమ్మ, గుండు రూప, పబ్బతి రాజ్యలక్ష్మి, మూడుదుడ్ల అండాలు, రాపోలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

కట్టంగూర్, నవంబర్ 1, ప్రభాతవార్త,





కట్టంగూరు మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రాలను శనివారం నల్లగొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. శ్రీనివాస్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా కట్టంగూరు మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఐకేపీ కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు అందజేశారు. మ్యాచర్ తప్పకుండా చూడాలని, కొలతల్లో ప్రామాణికతలు పాటించాలని సూచించారు. వారి వెంట కట్టంగూరు ఎంపిడిఓ పెరుమాళ్ల .జ్ఞాన ప్రకాష్ రావు, కట్టంగూర్ మండల ఏపిఎం రాములు, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శిశు విక్రయాలు జరిగితే సంబంధిత శాఖల అధికారులపై కఠిన చర్యలు తప్పవు

**అన్ని సంక్షేమ శాఖల అధికారులు ఆర్ సి ఓ లు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 01** శనివారం ఆమె తన చాంబర్లు సంక్షేమ అధికారులు ఆర్ సి ఓ లతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఆడ బిడ్డను కాపాడుకోవడంలో భాగంగా జిల్లాలో శిశు విక్రయాలు, బాల్య వివాహాలు, బాలికల పై లైంగిక దాడుల వంటివి జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అన్ని సంక్షేమ శాఖల అధికారులు ఆర్ సి ఓ లు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జిల్లాలో ఎక్కడ శిశు విక్రయాలు జరగకుండా, అలాగే బాల్య వివాహాలు, హాస్టల్ విద్యార్థులపై లైంగిక దాడులు వంటివి జరగకుండా చూడాల్సి న అవసరం ఉందని అన్నారు. ఎక్కడైనా శిశు విజరయాలు జరిగితే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. జిల్లాలో ఇటీవల శిశు విక్రయాలు, బాల్య విద్యార్థులపై లైంగిక దాడులు, బాల్యవివాహాలు, తదితర సంఘటనల నేపథ్యంలోశనివారం ఆమె తన చాంబర్లో సంక్షేమ అధికారులు, ఆర్సిఓలతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి చెందిన సమాజంలో ఇంకా శిశు విక్రయాలు, బాలికలపై లైంగిక దాడుల వంటివి జరగడం సిగ్గుచేటని అన్నారు. అన్ని శాఖలు ఈ



విశయాలపై క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, బిడ్డలను కన్న ఏ తల్లి దండ్రులు శిశువులను అమ్మడం ,దత్తత ఇవ్వడం వంటివి చేయకుండా ఉండాలని కోరారు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టాలు కఠినంగా ఉంటాయన్న విషయం మర్చిపోవద్దని తెలిపారు. సిడిపిఓలు వారి పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆడపిల్లల కోసం ప్రత్యేకించి బేటి బచావో, బేటి పడావో వంటి కార్యక్రమాలు ఉన్నాయని తెలియజేయాలని ,అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలు, స్కూల్ మేనే జ్మెంట్ కమిటీలలో ఈ విషయాలపై విస్తృత చర్చ నిర్వహించాలన్నారు. జిల్లాలోని దేవరకొండ, పెద్దవూర, తదితర ప్రాంతాలలో ఇలాంటి సంఘటనలు ఎక్కువగా జరుగు తున్నాయని, ఈ విషయం పై సి డి పి ఓ లు మరింత అప్రమత్తంగా ఉండి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. దేవరకొండ, నేరేడు గోమ్ము ,చందంపేట, పెద్దవూర, అడవి దేవులపల్లి వంటి మండలాలలో శిశువిక్రయాలు జరగకుండా, అలాగే బాల్య వివాహాలు వంటివి జరగకుండా అవగాహన కల్పించాలని, ఇందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అంతేకాక వాల్ పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు, చిన్న చిన్న వీడియోల ద్వారా సమాజంలోని అందరికి చైతన్యం కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చేవారం సి డి పి ఓ లు, సూపర్వైజర్లతో ఈ విషయంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు మండలాలలో అన్ని పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ స్కూళ్లను తిరిగి ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమాధికారి కృష్ణవేణి, గృహనిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, జిల్లా ఉప వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు ఉన్నారు.

# స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై ఎస్ఎఫ్ఐ భిక్షాటన

**స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతాం.**

**కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్**

**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 01** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని పట్టణంలో భిక్షాటన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8 150 కోట్ల స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు విడుదల చేయకపోవడంతో ఎస్సీ ఎస్టీ, బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని చెప్పి ప్రజా పాలనంటూనే పేద మధ్యతరగతి విద్యార్థులకు స్కాలర్షిప్ల ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. విద్యార్థులుఉన్నత చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోవడంతో కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు, సర్టిఫికెట్ ,మెమోలు



ఇవ్వడానికే ఫీజు కడితేనే సర్టిఫికెట్లను ఇస్తామంటూ విద్యార్థులను నిబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో విపరీతమైన వర్షాలతో పంటలు చేతికి రాక ఒకపక్క రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే పుండు మీద కారం చల్లినట్టు ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు చదువులు ముందుకు పోవడం కోసం ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు నవంబర్ 3 నుంచి కళాశాలలో నిరవధికంగా బంద్ చేస్తామంటూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని దీనివల్ల పేద మధ్యతరగతి చదువుల పైన భారంపడే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యావస్థను నిర్వీర్యం చేస్తూ కనీసం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల పై జాప్యం చేయడం దుర్మార్గం అన్నారు. భవిష్యత్తులో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకుంటే విద్యార్థులందరినీ కూడగట్టి బలమైన సమరశీల పోరాటాలకు విద్యార్థిలో సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శీనీ। నల్లగొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.ఏ సైఫ్, మారుపాక కిరణ్,నవదీప్.., ఆడిల్ చైతు వెంకట్, చరణ్, వరుణ్, సాయి ..వెంకట్,అఖిల్ మహేష్ ..శివ,కార్తీక్ సంపత్ ,తదితరులు పాల్గొన్నారు


# కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పిఉంచాలి

**, మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉన్నందున ఇబ్బంది అవుతుంది**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్గొండ( కేతపల్లి) ప్రభాతవార్త నవంబర్01*

శనివారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండలం, ఇనుపాముల, కొత్తపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తిరిగి వర్షాలు వచ్చేందుకు అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యాన్ని జాగ్రత్తగా ఉంచుకోవాలని, వర్షం వచ్చినా తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకొని కప్పి ఉంచాలన్నారు. వర్షం లేనప్పుడు ఆరబెట్టుకుని సరైన తేమశాతం వచ్చినప్పుడు తక్షణమే తూకం వేసి మిల్లులకు పంపించాలన్నారు. ఇందుకుగాను హమాలీలు, లారీలు అన్ని సిద్ధం చేసుకోవాలని, ఏక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇనుపాములలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద లారీలకు ర్యాంపు ఏర్పాటు చేయాలని, కొత్తపేటలో ప్రస్తుతం ఉన్న కొనుగోలు కేంద్రం ఎత్తున ఉన్నందున ఎక్కడైనా ప్రభుత్వ స్థలం ఉంటే చూడాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట డీసీఓ పత్యా నాయక్,డి ఆర్ ఫై ఓ శేఖర్ రెడ్డి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, తదితరులు ఉన్నారు.



# నల్లగొండ వార్త

## పెండింగ్ లో ఉన్న వివిధ దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ 01** శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో రెవెన్యూ అంశాల పై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న భూ రికార్డులు, భూ భారతి, భూ వివాదల దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ప్రతిమండలంలో పెండింగ్ ఫిర్యాదులను వారానికి ఒకసారి సమీక్షించాలని ,భూ సంబంధ వ్యవహారాల లో పారదర్శకతకు ప్రాధ్యనత ఇవ్వాలని,ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని చెప్పారు.సాదా బై నామల పై వచ్చిన ఫిర్యాదులను సైతం జాప్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు.అసైన్డ్ భూముల విషయంలో పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని, రెవిన్యూ అధికారు లందరూ అంకితభావంతో, చిత్త శుద్ధితో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. మొంథా తుఫాను సందర్భంగా భారీ వర్షాలతో చుట్టూ వరద నీరు చేరిన దేవరకొండ మండలం,కొమ్మేపల్లి ఎస్ టి గురుకుల పాఠశాల విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించిన మండల ,డివిజన్ రెవెన్యూ అధికారులను ఆమె అభినందించారు. అదనపు కలెక్టర్. జే శ్రీనివాస్, స్థానిక సంస్థలు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహాశీల్దార్లు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నవంబర్ । ప్రభాత వార్త తిప్పర్తి** తిరిగి వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. శనివారం ఆమె తిప్పర్తి మండలం, చిన్న సూరారం గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం తేమశాతాన్ని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం కుప్పలను పరిశీలించారు.ధాన్యం కేంద్రాల నిర్వాహకులు ,రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, సరైన తేమ శాతం వస్తే నాణ్యత ప్రమాణాలతో ఉంటే వెంటనే కాంటా వేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. తిరిగి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కువ రోజులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఉంచవద్దని చెప్పారు.డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

*బీబీనగర్, నవంబర్ 1 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని అన్నంపట్ల, ఎర్రబెల్లి తండా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్డిఒ నాగిరెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని ఆరబెట్టుకుని శుద్ధి చేసుకోవాలని రైతులకు తెలిపారు. తేమ శాతం రాగానే తూకం వేయాలని నిర్వాహకులను ఆదేశించారు. వెంట వెంటనే ధాన్యాన్ని లారీల్లో లోడింగ్ చేసి బిల్లులకు మిల్లులకు పంపాలని అన్నారు. ట్యాబ్ ఆపరేటింగ్ కూడా వెంటనే జరగాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక వసతులు పుస్తకాల నిర్వహణ తీరును



పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ మీనా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాకులు నవ్య, శాంత, అరుణ, రైతులు ఉన్నారు.

## భువనగిరి వార్త

## రాజయోగ శిక్షణతో విద్యా వ్యవస్థలో అద్భుతాలు

బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో విద్యావేత్తల సదస్సు హాజరైన వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు.

*బీబీనగర్ నవంబర్ 1 (ప్రభాతవార్త):*





సమాజానికి మూల స్తంభం అయినటువంటి విద్యా వ్యవస్థలో నైతిక విలువలు, రాజయోగ శిక్షణ ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని వక్తలు పిలుపునిచ్చారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి కారణంగా అనేక రుగ్మతలు తలెత్తుతున్నాయని, దీనిని నివారించేందుకు ధ్యాన సాధన, నైతిక విలువలపై శిక్షణ చక్కని పరిష్కార మార్గాలు అవుతాయని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రాసమీపంలోని బ్రహ్మ కుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ 'లో శనివారం విద్యావేత్తల శిక్షణ సదస్సు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల నుంచి ప్రొఫెసర్లు, అధ్యాపకులు ఇందులో పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తిని, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమంలో ప్రాక్టికల్ యాక్టివిటీల ద్వారా మెలకువలు నేర్పించారు. సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె.రాజ కుమారి, బి.కె.సునీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సులో అధ్యాపకులు విద్యార్థులకు నేర్పాల్సిన నైతిక విలువలు, జీవిత నైపుణ్యాలపై వివరంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఉస్మానియా వర్సిటీ మాజీ వీసీ టి. తిరుపతి రావు, ఉస్మానియా, అనురాగ్ వర్సిటీల మాజీ వీసీ ఎస్.రామచంద్రం, ఖిరాజయోగ ఫాట్ ల్యాబిశిక్షకులు బి.కె.మూఖేష్, బి.కె.చిత్ర, బి.కె.సుప్రియ, వివిధ కాలేజీల డీన్ లు, లెక్చరర్లు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మెటీరియల్ ధరలు పెంచవద్దు

*అడ్డగూడూరు, నవంబర్ 01 (ప్రభాతవార్త):*

ఇందిరమ్మ ఇండ్ల కోసం కావలసిన సిమెంటు, స్టీలు, ఇటుక వంటి మెటీరియల్ ధరలు పెంచవద్దని ఎంపీడీవో శంకరయ్య వ్యాపారస్తులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వ్యాపారస్తులు, మేస్త్రీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతించిన ధరలకే విక్రయించాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీవో ప్రేమలత, ఏఎస్ఐ ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సురేంద్రపురి లో కార్తీక మాస బ్రహ్మోత్సవాలు

*భువనగిరి రూరల్ నెంబరు 1(ప్రభాతవార్త)*

భువనగిరి మండల పరిధిలోని సురేంద్రపురి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం నుండి బుధవారం వరకు బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ నరసింహారావు తెలిపారు. సోమవారం త్రయోదశి సందర్భంగా పంచముఖ ఆంజనేయస్వామి మూలమూర్తికి పంచామృత నిజాభిషేకం, నాగవల్లి వ్రత సహస్రనామార్చన, నవగ్రహ మూలమూర్తులకు అభిషేక అర్చనలు, ఆకాశ దీపారాధన, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ. మంగళవారం వైకుంఠ చతుర్దశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి మూలమూర్తికి పంచామృత నిజాభిషేకము, తులసి పూజ, పురుష సూక్తి హోమము, అలివేలు మంగ, పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామివారికి కళ్యాణ మహోత్స వం, శేష వాహన సేవ, ప్రదోష కాలపూజ, మంత్ర పూజ, మంగళహారతులు, తీర్థ ప్రసాదములు, బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా పంచముఖ పరమేశ్వర మూలమూర్తికి పంచామృత నిజాభిషేకము, అలంకరణ బిల్వార్చన, మంగళ హారతి మంత్రపుష్పం, రుద్ర హోమం, మూల మంత్ర హోమం, 60 అడుగుల ఎత్తైన పంచముఖ హనుమదీశ్వర సంయుక్త మహామూర్తుల పాదాలకు 108 అష్టోత్తర కలశములతో క్షీ రాభిషేకం, మహా పూర్ణాహుతి, సామూహిక సత్యనారాయణ వ్రతములు, ధ్వజారోహణము, కుంభ సంప్రోక్షణము, మహదా ఆశీర్వాదము, కార్తీక దీపోత్స వం, ఆకాశ దీపారాధన, ప్రదోషకాల పూజ హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాదాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులందరికీ తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పూజా కార్యక్రమాలలో సురేంద్రపురి ఎండి కుందా ప్రతిభ, కుందా ప్రతాప్, వారి కుటుంబ సభ్యులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ నిరసన

జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా

*భువనగిరి రూరల్ నవంబరు 1 (ప్రభాతవార్త*



:ఎన్నికల ప్రచార సందర్భంగా భారత సైన్యం పట్ల ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో ఉండి సైన్యం పట్ల వారి కర్తవ్యం పట్ల నిబద్ధత లేకుండా మాట్లాడడం రేవంత్ రెడ్డి తన వక్రబుద్ధిని చూపించారని, ఆపరేషన్ సింధూర్ భారత సైనికుల వీరత్వానికి ప్రతీక సైనికుల దాడిలో అక్కడ దాడులు జరిగితే ఇక్కడ భారత సైన్యం పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్టు ఏది పడితే అది మాట్లాడితే బిజెపి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, మంగు నరసింహారావు , ఎండి మహమ్మద్, ఎండిఆకుతోట రామకృష్ణ , పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, యాట వెంకట్, కొలిచిలిమ మల్లికార్జున్, ఎంగిలి లక్ష్మణ్, ఎర్రబెల్లి నాగరాజు, బట్టు క్రాంతి, తంగళ్ళపల్లి గిరిధరాచారి, నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి, నువ్వుల నరసింహా, పెంటబోయిన నాగరాజు, వన నర్సింగ్, ఎరుపుల శివ, తుమ్మల నగేష్, కలకొండ రాజు తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ నవంబర్ 1 (ప్రభాతవార్త*



పండ్ల తోటల సాగుకు డ్రిప్ సేద్యానికి 90 శాతం సబ్సిడీ ఉద్యానవన శాఖ ఇవ్వనున్నట్లు ఆ శాఖ డివిజన్ అధికారి నసీమామోహరిన్ తెలిపారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని నందిపాడు విత్తనాభివృద్ధి సంస్థ క్షేత్రం, ఐలాపురం గ్రామాల్లో నిమ్మ తోట సాగుకు దరఖాస్తు చేసుకున్న వారి భూములను సాగుకు అనుకూలంగా ఉన్నావా లేవా అని పరిశీలించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ నందిపాడు ఫారంలోని 2ఎకరాలలో, ఐలపురం గ్రామంలో గాదె వాగ్దేవి 6 ఎకరాలలో నిమ్మతోట వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారని, ఆయా క్షేత్రల్లో భూముల సారం, నీటి లభ్యత పరిశీలించామన్నారు. పెట్టూరు మొక్కలు నాటేందుకు గుంతలు తీయాలని కోరామన్నారు. ఎరువులు వాడే విధానం, మొక్కలు నాటే పద్ధతి రైతుకు వివరించామన్నారు. నందిపాడు సీడ్ ఫారంలో 20 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించ్చానని సలహాలు, సూచనలు చేశామన్నారు. అంతర పంటలు సాగు చేసుకోవాలని సలహా ఇచ్చినట్టు తెలిపారు.

## ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి

*సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 1 (ప్రభాతవార్త)ఎలాంటి*

షరతులు లేకుండా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో జరుగుతున్న మోసాలను సిపిఐ నాయకులు గుర్తించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక్కో బస్తా 40 కిలోల 600 గ్రాములు తూకం వేయాల్సి ఉండగా 41 కిలోలకు పైగా తూకం వేయడం పట్ల వారు ఆగ్రహించారు. తూకంలో రైతులను మోసం చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారిణి పావని వచ్చి తూకంలో తేడాలను సవరించాలని ఆదేశించారు. జిల్లా అధికారుల ఆదేశాలు అందిన వెంటనే 20 శాతం లోపు తేమ ఉన్న ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. వరుసగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ధాన్యం మొలకెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 20 శాతం తేమ ఉన్న కొనుగోలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య కలకొండ సంజీవ, రైతు సంఘం నాయకులు తోకల రాంరెడ్డి, నల్లవెల్లి ముత్యాలు, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, మంచాల జంగయ్య, పందుల యాదగిరి, పల్లె రాములు, పల్లె గోపాల్ రెడ్డి, పబ్బు మారయ్య, చిలివేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టుదలతో నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవచ్చు

*మిర్యాలగూడ, నవంబరు 1. ప్రభాతవార్త:.*

ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళికతో పాటు క్రమశిక్షణతో కూడిన పట్టుదలతో చదువుకొని నిర్దేశిత జీవిత లక్ష్యాల్ని చేరుకోవచ్చని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాల చెందిన పూర్వ విద్యార్థిని కొండిపర్తి సత్యవేధకు గ్రూప్ 1 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 269 సాధించి వనపర్తి జిల్లా అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ గా నియమితులైన సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాల లక్ష్యాలను నెరవేర్చుకోనేందుకు కష్టపడి చదివి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. పట్టణానికి చెందిన విజేత కొండిపర్తి సత్యవేధకు రాష్ట్రస్థాయిలో ర్యాంకు రావడం అభినందనీయమన్నారు. ఆమెను ప్రేమగా తీసుకొని అదే స్ఫూర్తితో విద్యార్థులు ఇష్టంగా చదివి మంచి



ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ట్ర స్మ పట్టణాధ్యక్షుడు శ్రీపతి శ్రీనివాస్ ఆమెతోపాటు ఆమె తల్లిదండ్రులను అభినందంచి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే కే జయ రాజన్, ప్రధానోపాధ్యాయులు సు జయ్ కుమార్, ఎరగని ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*మిర్యాలగూడ, నవంబర్ 1. ప్రభాతవార్త:.*

మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బారాస రాష్ట్ర నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గూడూరు గ్రామంలో నేలకొరిగి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు ..10,000 పరిహారం ఇస్తామన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన కనుగుణంగా ప్రభుత్వం పంట నష్టం పై ఎలాంటి అంచనాలను రూపొందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఇప్పటివరకు సంబంధిత అధికారులు పంట నష్ట వివరాల నమోదులో క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమ న్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు



సిండికేట్ గా ఏర్పడి పేఛీ లు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 30000 /ల పరిహారం అందించాలన్నారు. ఆయన వెంట ప్రసాద్ శ్రీనివాస్ యాదవ్ నాగేశ్వరరావు రవి నాయక్ ఉన్నారు.

## రైతులకు ఎకరానికి 50 వేల పరిహారం చెల్లించాలి

. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్

*మిర్యాలగూడ. నవంబర్ 1 ప్రభాతవార్త*

మొంధా తుఫాన్ వల్ల రైతుల నడ్డి విరిగిందని చేతికొచ్చే దశలో ఉన్న పంటలు నేలమట్టమయ్యాయని. దీంతో పెట్టిన పెట్టుబడులు వెళ్లే పరిస్థితి లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎకరాకు 50 వేల పరిహారం చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్. ఖమ్మం నలగొండ ఉమ్మడి జిల్లాలలో తుఫాన్ కు పంటలు నేలమట్టమయ్యాయని,వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ఎకరానికి పదివేల పరిహారం చెల్లిస్తాం అనటం సరైంది కాదన్నారు. దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేసి పరిహారం అందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విపత్తుగా పరిగణించి 50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేసే స్థితిలో రైతులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. తేమశాతం తక్కువ ఉందని పత్తికి ధర తగ్గించడం సరికాదని, క్వింటాకు 70 వేల చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు.



ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రు , జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా కనకయ్య, ఏఐటీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, అంజనపల్లి రామలింగం, పోలేపల్లి ఉదయ్ కుమార్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్ల పట్ల వెంకన్న, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, రంగారెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో భారీ బహిరంగ సభ

5 లక్షల మంది హాజరు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

*మిర్యాలగూడ, నవంబరు 1 ప్రభాతవార్త*

భారత కమ్యూనిస్టు పార్టీ . సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్ల అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు 5 లక్షల మంది హాజరవుతారని, సభ విజయవంతానికి ఈ నెల 19న గద్వాలలో జీపు జాత ప్రారంభిస్తున్నామని. 20న మిర్యాలగూడకు చేరుకుంటుందన్నారు. మేధావులు. విద్యావంతులు. కవులు కళాకారులు. యువకులు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. పేద ప్రజల సమస్యల పక్షాన నిలబడి పోరాటాలు చేసేది కమ్యూనిస్టులేనన్నారు ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు జి రామచంద్రు. బిల్లా కనకయ్య. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్. మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం. జిల్లా యాదగిరి. పోలేపల్లి ఉదయకుమార్. గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న. వెంకటరెడ్డి. రంగారెడ్డి. మహిళ సమాఖ్య నాయకురాలు. ఎర్రబోతు పద్మ. దాసర్ల దుర్గమ్మ. శాంతి. ఎస్కే షమీం. కోటయ్య తదితరులు పాల్గొన్నారు




# మిర్యాలగూడ వార్త

## రోడ్లపై చెత్త వేస్తే చర్యలు కమీషనర్ శ్రీనివాస్

*మిర్యాలగూడ. నవంబర్ 1 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల పై చెత్త వేసే వారి పై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఆదేశానుసారం మున్సిపల్ స్పెషల్ డ్రైవ్ మాస్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం పట్టణం లోని 25 వార్డు లో కమిషనర్ పారిశుధ్య చర్యలు పర్యవేక్షి ంచి మాట్లాడారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వ్యర్థల నిల్వ కేంద్రాలని గుర్తించామని, ప్రజలకు ఇబ్బంది కలిగేలా జనావాసాల్లో చెత్తను వేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. అవసరం అయితే సీసీ కెమెరాల నిఘాతో చెత్తను రోడ్లపై వేసేవారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలంతా మున్సిపల్ వాహనాల్లో డంపింగ్ యార్డ్ కి చెత్తను తరలించాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, ముత్తినేని శంకర్,శ్రీనివాస్ రాథోడ్, యశ్వంత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

*తిరుమలగిరి నవంబర్ 1 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయుడు మంద పద్మా రెడ్డి తన జన్మదిన సందర్భంగా పాఠశాలలోని 9వ తరగతి చదువుతున్న 85 మంది విద్యార్థులకు గ్లాసులు, అదేవిధంగా అత్యధిక మార్కుల సంపాదించిన మొదటి విద్యార్థికి 1500 రెండో విద్యార్థికి వెయ్యి రూపాయలు నగదు పారితోషికం శనివారం అందచేశారు. ఈ సందర్భంగా మంద పద్మా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించి పాఠశాల మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కృష్ణమాచారి, ఉపాధ్యాయులు సున్నపోజు సోమయ్య, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా భూపతి స్వరూప రాణి బాధ్యతలు స్వీకరణ

*జాజిరెడ్డిగూడెం నవంబర్ 01(ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా భూపతి స్వరూప రాణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇక్కడ పనిచేసిన ప్రధానోపాధ్యాయురాలు పదవీ విరమణ పొందడంతో హెచ్ఎం స్థానం ఖాళీ అయ్యింది. ఈ నేపథ్యంలో స్వరూప రాణికి ఫుల్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలు నాయక్ హాజరై, కొత్త ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరిస్తున్న స్వరూప రాణిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో టీపీటీఐ రాష్ట్ర నాయకులు భూపతి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపాక సత్యం, అయ్యప్ప దీక్ష స్వాములు జెరిపోతుల లక్ష్మణ్, గజ్జి శంకర్, జెరిపోతుల సోమయ్య తదితరులు పాల్గొని స్వరూప రాణికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలి.

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త:



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో మగ్దూర్ నగర్ సమీపంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వ్యవసాయ కళాశాల వల్ల భూములు కోల్పోతున్న రైతుల ను ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్య దర్శి పశ్య పద్మ కోరారు. కళాశాల నిర్మాణం వల్ల భూమి కోల్పోతున్న కొంత మంది రైతు లు శనివారం తెలంగాణ రైతు సంఘం నాయకులను సంప్ర దించగా పశ్య పద్మ వారి బాధ లను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా పశ్య పద్మ మాట్లాడుతూవ్యవసాయ కళాశాల నిర్మాణం కొరకు ప్రభుత్వం సేకరించనున్న భూములను తరతరాలు గా సాగు చేసుకుంటూ లావుడ్యా పట్టాలు పొందిన చిన్న సన్న కారు రైతులు ఆవేదన చెందు తున్నారని మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి వారిని ఆదుకునే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ కళాశాల వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంద ని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆలోచన ఎంతో బాగుందని కానీ బాధిత రైతులకు న్యాయం చే యాలని సూచించారు. ఇక్కడ తరతరాలుగా ఈ భూమిని నమ్ముకొని సేద్యం చేసుకుంటు న్న రైతులు తమ పొలాలను ఆడపిల్లలకు కట్నంగా కూడా ఇచ్చుకొని ఉన్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రెవెన్యూ అధికారులు రైతులం దరితో మాట్లాడి వారికి న్యాయం చేయాలని కోరారు ఈ సందర్భం గా భూనిర్వాసితుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. భూని ర్వాసితుల కమిటీ కన్వీనర్ గా కాకి అమృత రెడ్డి, కో కన్వీనర్లు గా పోలగాని సైదులు, చెన్నగాని సైదులు తో పాటు మరో 12 మంది ని కమిటీ సభ్యులుగా ఎ న్నుకున్నారు. ఈ కమిటీ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారుల ను కలిసి తమ సమస్యలు విన్న వించి న్యాయం, నష్ట పరిహారం కోసం కృషి చేయాలని తీర్మానిం చారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు కంబాల శ్రీనివాస్ కొప్పోజు సూర్య నారా యణ పాల్గొన్నారు.

# 7 న జరిగే రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా జయప్రదం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త :



రిటర్న్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ లో నిర్వహించే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పలువురు రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయ కులు కోరారు. శనివారం పట్టణంలోని పెన్షనర్ల భవన్లో 7న నిర్వహించే మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత రిటైర్ అయిన ఉద్యోగులకు వెంటనే బకాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు పనిచేసే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగదు రహిత వైద్య సదుపాయం కల్పించడం లో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందటం పట్ల నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి ని అమలు చేయాలని కోరారు. ఈనెల 7న హైదరాబా దులో ని ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో జరగనున్న రిటైర్డ్ ఉద్యోగుల ధర్నాను విజయవం తం చేయాలని కోరారు. మండ లం లో ఉన్న పెన్షనర్లు పెద్ద ఎత్తు న పాల్గొనాలన్నారు. ధర్నా కార్య క్రమం కు వచ్చే పెన్షనర్ల సౌకర్యా ర్థం హుజూర్ నగర్ నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు ఎం ఎస్ ఎన్ రాజు, పారుపల్లి చంద్ర శేఖర్, మోహన్ రావు, లక్ష్మయ్య, విద్యాసాగర్, ఉషా రవి, ఎల్ సత్యనారాయణ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఏకాదశి వ్రతములు

మేళ్ళచెర్వు నవబర్ 1 ప్రభాత వా



స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ దుర్గాదేవి, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో వ్రతములు, అభిషేకములు, అర్చనలు, మంగళ హారతులు, దీప ప్రార్థనలు, ఆకాశ దీపోత్సవములు దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి: నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామ దేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూనృెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.



## పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 01,ప్రభాతవా



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పంట నష్ట పరిహారం వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన. హుస్సేన్ ప్రభుత్వాలను కోరారు. శనివారం హుజూర్ నగర్ మండలంలోని లింగగిరి గ్రామంలో పార్టీ మండల కమిటీ సమావేశం బండి గోపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ వ్యవసాయాని పెట్టుబడులు పెరగడంతో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 20 వేల చొప్పున మొత్తం 40 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు . స్థానిక వ్యవసాయ అధికారులు ఈ ప్రాంతంలో కేవలం రెండు, మూడు శాతమే నష్టం వాటిల్లిందని ,ఆర్థిక సహాయం రాదని రైతులతో చెప్పడం సరి కాదన్నారు .వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగేళ్ల వెంకట చంద్ర, కొప్పుల నాగమ్మ, నూకల లక్షీ ్మ ,నరసమ్మ , బిక్షం ,ఖాసిం,వెంకటయ్య ,వెంకటేశ్వర్లు లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి వారి మన్యుసూక్తాభిషేకము..

హుజూర్ నగర్ రూరల్, నవంబర్01,ప్రభాతవా

మ్తండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం పురస్కరించుకొని శనివారం స్వామివారికి ఉదయం 9 గంటలకు మన్యుసూక్తాభిషేకము ,నాగవల్లి దళాలతో అర్చన ,ఆరగింపు, మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి టి వెంకట చలపతి ,అర్చకులు అలహరి నరసింహచార్యులు, సిబ్బంది, గోపాలపురం గ్రామ ప్రజలు ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నేతలు

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 1,ప్రభాత వార్త:



హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో కోదాడ ఎమ్మె ల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ని శనివారం హుజూర్ నగర్ పట్టణ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అపరిష్కృతం గా ఉన్న కార్యక్రమాలు, స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసు కువెళ్లారు. మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డితో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని ఆమె వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ టీపీసీసీ జాయిం ట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లి కార్జునరావు, నా యకులు సమ్మెట సుబ్బరాజు, గంజి శివ తదితరులు పాల్గొన్నా రు.

## సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలి



నేరేడుచర్ల నవంబర్ 1 ప్రభాతవార్త

సంక్షేమ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని నేరేడుచర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు యారవ శ్రీనివాస్ కోరారు, శనివారం ఆయన స్థానిక భవన నిర్మాణ కార్మిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూకార్మికుల పెండింగ్ క్లైములను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు, నిత్యం ఎంతో కష్టపడి పనులు చేస్తున్న కార్మికులందరూ ప్రతి సంవత్సరం సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.ప్రభుత్వం కార్మికులకు భరోసా కల్పించాలని, సంక్షేమ బోర్డు నుండి ప్రమాద బీమా 10 లక్షలు,సాధారణ బీమా 2 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులకు అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలని, వెల్ఫేర్ బోర్టులోని నిధులను కార్మికులకే ఖర్చు చేయాలన్నారు. లేబర్ కార్యాలయాలలో అధికారులను నియమించి కార్మికులకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ సత్తార్, కోశాధికారి గుంజ రవీందర్, కోటేశ్వరరావు,షరీఫ్ అజయ్ కుమార్, కరీముల్లా,సైదా, మట్టయ్య,నరేష్,శ్రీను, నాగమ్మ,కొండలు,కరుణాకర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీకి తరలిన ఎమ్ ఆర్ పి ఎస్ నేతలు

నేరేడుచర్ల నవంబర్ 1 ప్రభాతవార్త



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చలో హైదరాబాద్ ఆత్మ గౌరవ ప్రదర్శన ర్యాలీకి శనివారం నేరేడుచర్ల ఎమ్ ఆర్ పి ఎస్,ఎంఎస్ పిఅనుబంధ సంఘాల నాయకులు తరలి వెళ్లారు, చలో హైదరాబాద్ కు తరలి వెళ్లిన వారిలో ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ ఎమ్ ఆర్ పి ఎస్ పాలకీడు మండలం ఇన్ చార్జి ఇంజమూరు మల్లయ్య ఎంఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య పట్టణఅధ్యక్షుడు ఇంజమూరి శ్రీకాంత్ ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు వడ్లమూడి ఉపేందర్ ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య పోదుగంటి మధు శ్రీరాములు సందీప్ పాల్గొన్నారు

# బార్లను తలపిస్తున్న పర్మిట్ రూములు

రాజాపేట, నవంబర్ 1, ప్రభాతవార్త : రాజపేట మండలంలోని పొట్టిమర్రి వైన్స్ యాజమాన్యం నిబంధనలు తుంగలో తొక్కుతూ ఎక్సైజ్ అధికారుల పూర్తి అండతో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ధనార్జన ధ్యేయంగా కొనసాగుతున్నారు. పక్కన వున్న పర్మిట్ రూంలు పేరుకే కానీ బార్ల తలపిస్తున్నాయి. రఘునాథ్ పూర్ పరిధిలోని పొట్టిమర్రి చౌరస్తా వద్ద ఉన్న అరుణాచల వైన్స్ పక్కనే ఏర్పాటుచేసిన పర్మిట్ రూం నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు. విశాలమైన ఆవరణలో కుర్చీలు, టేబులు ఏర్పాటుతోపాటు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రత్యేకమైన పొయ్యిలను ఏర్పాటు చేసి ఇష్టం వచ్చిన ఆహారాన్ని తయారు చేస్తూ మందుబాబుల జేబుకు మరింత చిల్లులు పెడుతున్నారు. మందు బాబులు రోడ్లపై వాహనాలు నిలిపి గంటల తరబడి పర్మిట్ రూంలో కూర్చోవడంతో రోడ్డున వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అదేవిధంగా వైన్స్ చుట్టూ దాబాలలో సైతం మందు బాబులకు అడ్డగా మారింది. విచ్చలవిడిగా సెట్టింగులు



కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోని పాపాన పోవడం లేదని మండల ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత ఎక్సైజ్ అధికారిని వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించలేదు




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి.

...ఆలేరు, నవంబర్ 1, ప్రభాతవార్త,



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శనివారం మం డల పరిషత్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెటీరియల్ సరఫరా దారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు. పేదల కోసం నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇండ్లకు అధిక ధరలకు కాకుండా తక్కువ ధరలకు మెటీరియల్ అందించాలని అధికారులు సూచించారు. అలాగే ఇసుక రవాణా కూడా తక్కువ ధరకు అందించేందుకు ట్రేడర్లతో చర్చించా రు. ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తవ్వేలా అందరూ సమన్వయంతో పనిచే యాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, తహసిల్దార్ వి. ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ బి. శ్రీని వాస్, ఎంపీఓఅనురాధ, ఏఈవెంకటేశ్వర్లు, ఏఎస్ఐ ఆంజనేయులు, పాల్గొన్నారు.

## యాదాద్రిశుడికి నిత్య పూజలు.

యాదగిరిగుట్ట,నవంబర్, 01,(ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య క్షేత్రంలో ఆలయ అర్చకులు నిత్య ఆరాధనలు నిర్వహించారు. అనంతరం సువర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక మాసం పురస్కరించుకొని వ్రత మండపంలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి స్వామి వారి మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కు బడులు చెల్లించుకున్నారు. స్వామివారి నిత్య రాబడిలో భాగంగా శనివారం రూ.39,50,375,ఆదాయం వచ్చినట్టు అధికారులు తెలిపారు.

## మాసపత్రిక ఆవిష్కరణ

యాదగిరిగుట్ట, నవంబరు1, ప్రభాతవార్త :



దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. హరీష్ శనివారం దేవస్థాన యాదగిరి మాసపత్రిక మూడవ సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రధాన అర్చకులు సురేంద్రచార్యులు, యాదగిరి మాసపత్రిక ఎడిటర్ ఈశ్వర్ కుమార్ లు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో హైకోర్టు జడ్జి

యాదగిరిగుట్ట, నవంబర్ 1, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని శనివారం ఏకాదశి పర్వదినం సంద ర్భంగా హైకోర్టు జడ్జి కే సుజన దంపతులు దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు శ్రీ సత్యనారాయణ స్వామి వారి మొక్కు వ్రత పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారిని దర్శించుకున్న సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసిన అర్చకులు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

## మండలంలో ఏఐటీయూసీ జండావిష్కరణలు

రాజాపేట, నవంబరు 1 ప్రభాతవార్త :



రాజపేట మండలంలో అన్ని గ్రామాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటియుసి 106వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐటిసి జండా విష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటిసి మండల కార్యదర్శి మూలపోచయ్య సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగురు లింగం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాగుపట వెంకటయ్య,సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, నంద మల్లేశం, కట్ట మల్లేశం, పుట్ట గణేష్, ఆకుల బాల నరసయ్య, పందుగ పెద్దలు, దయ్యాల సిద్దులు, ఎల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు వచ్చిన ఎంపీ మసూద్ కు రాజపేట వాసుల స్వాగతం

రాజాపేట, నవంబర్ 1, ప్రభాతవార్త :

ఎంపీ ఇమ్రాన్ మసూద్ శుక్రవారం రాత్రి హైదరాబాద్ కు చేరుకోగా తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తురక కాశ నాయకులు ఇమ్రాన్ మసూద్ ని శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడేసాబ్ మాట్లాడుతూ తురక కాశ సమస్యల గురించి గుర్తు చేశారు. ఎంపీ మసూద్ స్పందిస్తూ తాను ఢిల్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని తెలిపారు. సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్, లీగల్ సెల్ అడ్వైసర్ సయ్యద్ యమీన్ బాషా, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం, భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మోలాన తదితరులు పాల్గొన్నారు.

## కరీం కుటుంబానికి ఆర్థిక సాయం

మోటకొండూర్, నవంబర్ 01, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాంచారి పేట గ్రామానికి చెందిన మహమ్మద్ కరీం శుక్రవారం సాయంత్రం ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెంద దంతో విషయం తెలుసుకున్న హైదరాబాదులోని నాగోల్ సుప్రజ హాస్పిటల్ వారి సౌజన్యంతో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కరీం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, పైళ్ల సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ శర్మ, శిగ అంజయ్య, మాజీ సర్పంచ్ కల్లూరి సత్యనారాయణ, గంధమల్ల గిరి, ముస్కు బాల్ రెడ్డి, గంధమల్ల లింగస్వామి, జగదీష్, రహీం, బురాన్, మదార్ ,బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత..

.ఆలేరు, నవంబర్ 1,(ప్రభాతవార్త,

ఆలేరు మున్సిపల్ 2 వ వార్డు లో సోమరాజు గూడెం కు చెందిన పర్రె రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతిని కుటుంబాన్ని పరామర్శించి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత సహకారం తో 50 కేజీ ల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీర్ల యువసేన నాయకులు పర్రె రమేష్, కర్రె అజయ్, అందె అఖిల్, వానరాసి మార్క్, మోతె వెంకటేష్, గ్యార సిద్దులు, పర్రె రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తనలు

రాజాపేట, నవంబర్ 1, ప్రభాతవార్త :

ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శనివారం రాజపేట మండలంలో మర్కుకుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో నగర సంకీర్తనలు ప్రత్యేక పూజలు పలు ఆలయాల్లో జరిగాయి. రాజాపేట, కాల్వపల్లి, చల్లూరు, రఘునాథపురం గ్రామాలలో ప్రధాన వీధుల గుండా నగర సంకీర్తనలు నిర్వహించారు. అదరాసపల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు హరే రామ నామ జపంతో కొనసాగాయి. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో రాజపేటలోని పలు ఆలయాల దర్శనం చేసుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పల శ్రీనివాసులు, బీర్ల శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, ఉప్పల రమేష్, ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు భావానంద అష్టక పఠనం సామూహికంగా చేశారు.

## ఆలయ గోశాలలో ఉచిత టీకాలు

రాజాపేట, నవంబర్ 1 ప్రభాతవార్త:



రాజపేట మండలం రేణికుంట గ్రామంలోశ్రీగిరి సంఖ్యల్పసిద్ది శ్రీ వెంకటేశ్వరస్వామి గోశాలలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి రైతు సోదరులందరూ పాడిపశువులకు, దూడలకు గాలికుంటు టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలన్నారు. గాలికుంటు వ్యాధి వలన ఆర్థికంగా నష్టపోతున్నారని ,ఆవుల్లో, గేదెల్లో ఈ వ్యాధి వలన పాల ఉత్పత్తి తగ్గి, మేత తినకపోవడం, జ్వరంతో బాధపడడం, చూడు గేదెలు,ఆవులు ఈడ్చుకుపోవడం,పనిచేసే ఎద్దులు, కోడెదూడలు పని చేసే సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందని రైతులు గమనించాలన్నారు. పప్పు జాతి పశుగ్రాసాలు సాగు చేసుకున్నట్లయితే మాంసకృతులు అధికముగా ఉండటం వలన రోగ నిరోధక శక్తి పెరుగును, దీనితోపాటు దాణ ఖర్చు తగ్గి,పాల ఉత్పత్తి పెరిగి రైతుకు ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కల్లే రవి, కే. సిద్దులు,తిప్పర్తి శ్రీకాంత్, బర్మా వరుణ్, పాడిరైతులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

రాజాపేట, నవంబరు 1, ప్రభాతవార్త :

రాజాపేట మండలం జిల్లా సరిహద్దులో ఉన్న కారణంగా దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నదని ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శనివారం మాట్లాడారు. బావుల దగ్గర , మేకలు, గొర్లు, ఆవులు, ఏ ఇతర విలువైన వస్తువులు ఉన్నా యజమానులు అక్కడే పడుకోవాలి లేదా సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామాల్లో వస్తువులు అమ్మడానికి కొనడానికి వేస్తే వారి ఆధార్ కార్డ్ , వాహనం యొక్క డాక్యుమెంట్, వాహనము ఫోటోను, వ్యక్తి ఫోటోను తీసి గ్రూప్ లో పెట్టాలన్నారు. ఊరు చివర ఊరి బయట ఎవరైనా అపరిచితులు ఎక్కువ సేపు గడిపిన వారి వివరాలు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ సాయం

రాజాపేట, నవంబర్ 1, ప్రభాతవార్త :

రాజాపేట మండలం కొండ్రెడ్డి చెరువు గ్రామంలో ఇటీవల అభివృద్ధి



చెందిన కర్రె మహేష్ కుటుం బాన్ని శనివారం తాజా మాజీ సర్పంచ్ ఉప్పరి లావణ్య నగేష్ పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేసి మానసిక ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కర్రె రామనాథం, కర్రె లక్ష్మీ నారాయణ, కర్రె మల్లేశం, ఉచింతల కనకయ్య, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఎకరాకు 40 వేల నష్టపరిహారం అందించాలి

*నూతనకల్.. నవంబర్ 01 ప్రభాతవార్త..*

తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు 40 వేల నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంతో పాటు పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న వరి పంట పొలాలను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కష్టించి సాగుచేసిన వరి పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో వచ్చిన వర్షాలకు పూర్తిగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో




సామ సురేందర్ రెడ్డి, ఉప్పుల పరమేష్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, అనంతుల రాఘవులు, సామ వెంకటరెడ్డి, కూసు రామచంద్రు, పెద్దింటి జగన్ రెడ్డి, జటంగి సురేష్, రేసు జనార్ధన్, దగ్గుల రామచంద్రు, ఉప్పుల మల్లయ్య, సామ శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులున్నారు.

## ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలి

*నాగారం నవంబర్ 1 ప్రభాత వార్త.*

ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలి అని అదనపు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శిరీష అన్నారు శనివారం నాగారం మండల కేంద్రంలో ఉన్న ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ 2024 ఏప్రిల్ మార్చి 25 వరకు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు గ్రామాలలో మూడు రోజు బస చేసి గ్రామ సభలు నిర్వహించి వాటిలో వచ్చిన అభ్యంతరాల వివరల ను అడిగి తెలుసు కొని ఏమైనా ఉంటే వాటిని




తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశ లచ్చి రామ్ నాయక్ రామకృష్ణ ఎంపీడీవో భీమ్ సింగ్ ఏపీఓ రవికుమార్ ఎస్ఆర్పి మన్నె నాయక్ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంగా వాహనాలు నడపవద్దు



*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

రోడ్డు ప్రమాదాలు ఏ సమయంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎలాంటి సందర్భాల్లో జరుగుతున్నాయి అని అధ్యయనం చేసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశించారు. రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా శనివారం సూర్యాపేట రూరల్ పరిధి జాతీయ రహదారి 65 పై గల టేకుమట్ల, ఖమ్మం జాతీయ రహదారి పై మలుపు, రాయినిగూడెం, పిల్లలమర్రి జంక్షన్, జనగామ ఎక్స్ రోడ్, అంజనాపూరి కాలనీ జంక్షన్, కోత్తమార్కెట్ రోడ్డు జంక్షన్, ఎఫ్సీఐ గోదాం వద్ద రోడ్డు ప్రమాద స్థలాలు బ్లాక్ స్పాట్స్ ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ నర్సింహా పరిశీలించారు. రోడ్డు అథారిటీ అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ ప్రమాద స్థలాలను నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద, మూలల వద్ద, గ్రామాల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగడానికి గల కారణాలను అధ్యయనం చేసి ఇంజనీరింగ్ లోపాలను సవరించాలని, లైటింగ్ ఏర్పాటు చేయడం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, వేగ నియంత్రణ పాటించడం, పొదలు తొలగించడం, బ్లింకింగ్ లైట్స్ పెట్టించడం లాంటి చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కమిటీలు ప్రమాదాల నివారణకు పటిష్టంగా కృషి చేయాలని ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ముందస్తు జాగ్రత్తలే శ్రీరామరక్ష అని అన్నారు. వాహనాలను అతివేగంగా నడపవద్దని, ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయవద్దు, రోడ్లను దాటే సమయంలో వెనుక ముందు చూసుకోవాలని కోరారు. రహదారుల వెంట ఉన్న గ్రామాల రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు తప్పుడు మార్గంలో వెళ్ళవద్దని నిబంధనలు పాటించాలని కోరారు. సీటు బెల్టు పెట్టుకోవడం ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ పెట్టుకోవడం తప్పనిసరి అని గుర్తు చేశారు. ప్రమాదం సంభవిస్తే తక్షణం డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని గోల్డెన్ అవర్ ను సద్వినియోగం చేయాలని పిసిఆర్ చేయడం ప్రథమ చికిత్స అందించడం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట డిఎస్పి ప్రసన్నకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సూర్యాపేట రూరల్ బాలు నాయక్, ట్రాఫిక్ సాయిరాం, పట్టణ ఎస్ఐ శివతేజ తదితరులు ఉన్నారు.

# సవరణ ప్రక్రియ సమర్ధవంతంగా చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షి ంచారు. నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ ఎ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002 2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి ఎ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి సి క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఓటర్ లిస్టుల జాబితాకు సంబంధించిన 6.7.8 ఫారములను త్వరగా ఎంక్వయిరీ చేసి ఏడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ లను నియమించాలని, బి ఎల్ ఓ లు యాప్ ద్వారా ఎప్పటికప్పుడు వివరాలను పొందుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, సూర్యాపేట ఎమ్మార్వో కృష్ణయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్డెంట్ సంతోష్ కిరణ్, ఎలక్షన్ డి టి వేణు తదితరులు పాల్గొన్నారు.






## బాసటగా పోలీసు భద్రతా స్కీం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీం నగదు చెక్కు ను జిల్లా యస్.పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం అందజేశారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, డి సి ఆర్ బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్సై రామచందర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్దతు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

*నూతనకల్.. నవంబర్ 01 ప్రభాత వార్త..*



రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని టీక్యాతండా లో ఆగ్రోఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389 బి గ్రేడ్ ధాన్యానికి రూ.2369 ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, చంద్రశేఖర్, నిర్వాహకులు చిత్తలూరి నారాయణ, దామోదర్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, లవకుశ, నరసింహ నాయక్, మోహన్ నాయక్ రైతులు తదితరులు ఉన్నారు.

## ధర్నాను జయప్రదం చేయాలి

*నూతనకల్.. నవంబర్ 01 ప్రభాత వార్త.*

.అపస్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న హైదరాబాద్ లోనీ ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాషనపల్లి మల్లయ్య, ఏ.సత్యనారాయణ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 3న మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇట్టి సమావేశానికి కార్యవర్గ సభ్యులు, మాజీ అధ్యక్షకార్యదర్శులు, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

# అకాల వర్షాలకువరి పత్తి రైతులను ఆదుకోవాలి

చౌటుప్పల్, నవంబరు 1 ప్రభాతవార్త,

చౌటుప్పల మండల వ్యాప్తంగా సొసైటీ, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వానకాలం వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఎం మండల కమిటీ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో రైతులు గత 25 రోజులుగా తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి ప్రభుత్వము వివక్ష చూపుతోందని అన్నారు. కానీ ప్రభుత్వం తక్షణమే మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని పరిమితి లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా కాల్వలు, చెరువులు, బావులు, బోర్ల కింద నాటు పెట్టి కోతలు కోసిన వరి ధాన్యాన్ని ఆయా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో వరి ధాన్యము రాశులు పోసినా ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేస్తలేరని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని అన్నారు. ఇప్పటికే మార్కెట్ లలో వానకు తడుస్తూ వడ్లు మొలకెత్తి, నల్లగా మారి నానా ఇంబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దాన్యం మార్కెట్




లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 నుంచి 15 వేల రూపాయలకుపైగా పట్టాలకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని ప్రభుత్వమే వరి ధాన్యం నిల్వ కోసం పట్టాలు, వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి దేవేందర్ రెడ్డి, బోదాస్ వెంకటేష్, కొండె శ్రీశైలం, చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటా

**సామాజిక కార్యకర్త జక్కల ఎల్లయ్య యాదవ్**

మిర్యాలగూడ, నవంబరు 1. ప్రభాతవార్త:



మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన బత్తుల పెద్దమ్మ శనివారం మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త జక్కల ఎల్లయ్య యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలు పెద్దమ్మ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని కోరుకుంటూ దహన సంస్కారాల నిమిత్తం వచ్చిన బంధువులకు ఉచిత భోజన వసతి కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరి రుణం తీర్చుకునేందుకు త నవంతు సహకారంగా ఉదారత్వంతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట గుండెబోయిన కిరణ్, నాగరాజు, సతీష్, బొల్లం అజయ్, నరేష్,బత్తుల నాగరాజు, మేకల రాజు, నరేందర్, రామయ్య, లింగయ్య తదితరులున్నారు.

## ప్రైమరీ విద్యార్థుల అవగాహన పర్యటన

ఐనవోలు,ప్రభాతవార్త,

ఫైండర్ పాఠశాల ప్రీప్రైమరీ వి ద్యార్థులు శనివారం సమా జంలో ముఖ్యమైన సేవలపై అవగాహన కలిగించడానికి ఒక విద్యా పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు సూప ర్ మార్కెట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్యాంక్ మరియు పెట్రోల్ బంక్ లను సందర్శించారు.సూపర్ మార్కెట్‌లో విద్యార్థులు నిత్యావసర వస్తువులు ఎలా కొనుగోలు చేస్తారు, బిల్లింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అనే విషయాలను నేర్చుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, నర్సులు ప్రజలకు ఎలా సేవలు అందిస్తారో తెలుసుకున్నారు. బ్యాంకులో డబ్బును ఎలా ఆదా చేస్తారు, దాన్ని ఎలా భద్రపరుస్తారు అనే విషయాలను గమనించారు. చివరిగా పెట్రోల్ బంక్‌లో వాహనాలకు ఇంధనం ఎలా నింపుతారు, దాని ప్రాధాన్యత గురించి అవగాహన పొందారు.ఈ పర్యటన విద్యార్థుల్లో సామాజిక అవగాహనను పెంపొందించి, పాఠశాల పాఠ్యాంశాలను నిజజీవిత అనుభవాలతో అనుసంధానించేలా చేయడంలో సహాయపడింది అని ప్రిన్సిపాల్ సుభానోద్దీన్ వివరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కవిత, హైమావతి, నాగశ్రీ మరియు లక్ష్మి ్మ లు ఉత్సాహంగా, ఆనందంగా పాల్గొన్నారు

## బ్రిడ్జి కింద నిలిచిన వర్షపు నీరు

**వాహనదారుల ఇబ్బంది చిట్యాల రైల్వే బ్రిడ్జి కింద నిలిచిన వర్షపు నీరు**

**హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై భారీగా నిలిచిన వాహనాలు**

చిట్యాల రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త :





తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా చిట్యాల రైల్వే బ్రిడ్జి కింద వరద నీరు భారీగా నిలిచిపోయింది. దీంతో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. రైల్వే బ్రిడ్జి కింద వరద నీరు భారీగా చేరి నిలిచిపోయి చెరువును తలపిస్తోంది. జాతీయ రహదారిపై రెండు నుంచి మూడు అడుగుల మేర వరద నీరు నిలిచి ఉండటంతో వాహనదారులు భయాందోళనల మధ్య ప్రయాణం సాగిస్తున్నారు. దీంతో హైదరాబాద్ నుంచి నార్కట్ పల్లి వైపుకు రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీటి నుండి వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో పెద్దకాపర్తి వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద నీరు తొలగించేందుకు సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఈ రహదారిపై అధికారులు స్పందించకపోవడం పట్ల వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు పోలీసులు అక్కడికి చేరుకుని బ్రిడ్జి కింద నిలిచిన నీటిని మోటార్ల ద్వారా నీటిని బయటకు పంపేలా చర్యలు చేపట్టారు. అయినా నీటి ప్రవాహం కొనసాగుతోంది. వరద నీటి నుండి వాహనాలు వెళ్తున్న క్రమంలో కారు, ఆటో గుంతలలో ఇరుక్కుపోవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి, పోలీస్ సిబ్బందితో కలిసి ఆ వాహనాలను బయటకు తోసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. రహదారిపై రద్దీ కారణంగా వాహనాలను మండలంలోని పెద్దకాపర్తి నుంచి రామన్నపేట మీదుగా చిట్యాలకు మళ్లించారు.

## చౌటుప్పల్



వార్త

## ఆర్థిక సాయం అందజేత

చౌటుప్పల్, నవంబర్ 1 ( ప్రభాతవార్త,



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని హనుమాన్ నగర్ లోనిహనుమాన్ యూత్ ఆధ్వర్యంలో కాలనీకి చెందిన పెడకంటి వెంకటేశం ఇటీవల మృతి చెందరు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా హనుమాన్ యూత్ సభ్యులు సమకూర్చిన రూ. 30000 ఆర్థిక సాయంను శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చప్పిడి హరీష్ రెడ్డి, పొన్నాల శివ, చప్పిడి శ్రీనాథ్ రెడ్డి, పబ్బు వినోద్ కుమార్, గుంకల మహేష్ యాదవ్, శంభు ప్రశాంత్, వజ్రాల ప్రవీణ్, ఎండి. యూసఫ్, ఈ.మురళి, కె.శ్రీకాంత్, ఓ. రాజు, పి. కొండల్ రెడ్డి, కె. శివ, టి. సూర్య, బి.గోపి, ఎన్.అఖిల్, యస్.సత్యనారాయణ, రాజు, సోనూ నాయక్, శివ రెడ్డి, తడక అమర్, పిల్లలమరి చంద్రమౌళి, మధు, శ్రీశైలం, శ్రీకాంత్, యోగి, రాజు, నరేష్ యాదవ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రవీందర్ కు ఏ.పీ.జే. అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెంట్ అవార్డు

సూర్యాపేట టౌన్, నవంబర్ 01, ప్రభాతవార్త

:డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెంట్ అవార్డు. 2025 రావడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్ కుమార్ అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బి.ఈడీ. కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. ఎస్. రవీందర్ కి అక్టోబర్ 15 న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరము వారు అందించే ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెంట్ అవార్డు. 2025 కి ఎంపిక చేశారు. ఇటీవలనే డాక్టర్ రవీందర్ కు ఇంటర్నేషనల్ టీచర్ ఎక్సలెంట్ అవార్డు 2025 అందుకున్నారుత్రేతా యుగ్ ఫౌండేషన్,యూపీ,అయోధ్య వారు అందించే ఈ ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు 2025 కి ఎంపిక కావడం , రెండు అవార్డులు ప్రతిష్టాత్మకమైన త్రేతా యుగ్ ఫౌండేషన్ నుండి రావడం ఎంతో అభినందనీయమని అని తెలియజేశారు. డాక్టర్ రవీందర్ తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీఈడీ కళాశాల యందు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు.. డాక్టర్ రవీందర్ కి ఈ అవార్డు రావడం పట్ల తమ తల్లిదండ్రులు సిగ లక్ష్మయ్య, మణెమ్మ, సతీమణి స్వరూపారాణి, సోదరి గోపగాని ఉషశ్రీ, సూర్యాపేట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ , సూర్యాపేట జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్ కుమార్ సోదరులు పృథ్వి కుమార్, దుర్గాప్రసాద్, రాజేశ్వరి అభినందనలు తెలియజేస్తూ, ఇంకా ఎన్నో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షి ంచారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

## చిన్నకాపర్తిలో స్నేహితుడి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం






**చిట్యాల రూరల్, నవంబర్ 01, ప్రభాతవార్త**

:ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడడంలో రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారని పలువురు పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన రుద్రారపు చందు ఇటీవల మృతి చెందగా ఆయన జ్ఞాపకార్థంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 201617లో పదోతరగతి చదువుకున్న తోటి బాల్యమిత్రులు ఆధ్వర్యంలో అపర్ణ హాస్పిటల్ నల్గొండ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో యువత, నాయకులు 20మంది రక్తదానం చేశారని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని, ఆపదలో ఉన్న ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగిస్తామని పేర్కొన్నారు. అంతకుముందు బాల్యమిత్రులు చందు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈకార్యక్రమంలో బాల్య స్నేహితులు తుమ్మకుంట్ల సాయికుమార్, రుద్రారపు సాయికుమార్, వరికుప్పల నవీన్, మెట్టు రాము, ఆవుల శివ, రూపని గణేష్, రూపని పవన్, మాలిగ కిరణ్, రేగులగడ్డ శివ, వినయ్, భాస్కర్, నరేష్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం

## జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

**నవంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం మరియు చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అని అన్నారు. ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు.



తరువాత, ఎమ్మెల్యే మరియు కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం.

## !ఓపిక సహనమే ఉద్యోగికి పేరు తెచ్చిపెడుతుందిపదవీ విరమణ చేసిన ఎంపిడిఓ ఆంజనేయులు కు వీడ్కోలు

**పరకాల నవంబర్ 1 (ప్రభాత వార్త**

)ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని గణపతి డిగ్రీ కళాశాలలో పదవీ విరమణ చేసిన ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు కు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ పొందేది ఉద్యోగానికి మాత్రమే సేవకు కాదన్నారు. జీవితాంతం పేదలకు సెవలందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరి 38 ఏళ్లుగా ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై ఉద్యోగ బాధ్యతలను నీతి నిజాయితీతో పాటు ఓపిక సహనానికి మారుపేరుగా ఎంపీడీఓ ఆంజనేయులు సేవలు అభినందించదగినవని ఎమ్మెల్యే కొనియాడారు. ఎంపీడీవో వృత్తి అనేది ఎంతో గొప్పదన్నారు. మంచికి మారుపేరుగా సౌమ్యుడిగా మండలంలో చిరకాలంగా విధులు నిర్వహించిన ఆంజనేయులు ఏనాడు రాజకీయ ఒత్తిళ్లకు గురి కాలేదని కార్యాలయానికి పేదవాడు వచ్చినా సంపన్నులు వచ్చినా అందరినీ ఒకేలా చూసేవారన్నారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో పెద్ది మంచివాడిగా పేరు సంపాదించుకొని నేడు పదవి విరమణ చేయడం అందరికీ బాధాకరంగానే ఉన్నప్పటికీ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని పేర్కొన్నారు. పెద్ది ఆంజనేయులు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణ జ్యోతి మండల సమైక్య లో టాస్ ఉల్లాస్ శిక్షణ

**ధర్మసాగర్ నవంబర్ 1 (ప్రభాతవార్త):**

శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని స్వర్ణ జ్యోతి మండల సమైక్యలో టాస్ ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో నిరాక్షరాస్యులను అక్షరాస్యులుగా తయారు చేయాలనే ఉద్దేశంతో పదవ తరగతి చదవని వారికి ఓపెన్ 10 తరగతి ఇంటర్ చదవని వారికి ఓపెన్ ఇంటర్ లో జాయిన్ చేయడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి డిపిఎం పద్మప్రియ ఐ బి డి పి ఎం దయాకర్ ఏ పి ఎం దేవానందం ఎం ఎస్ ప్రెసిడెంట్ పవిత్ర ఎం ఎస్ కోశాధికారి అరుణ టాస్ సి ఆర్ పి లు కవిత రమ ఐ బి సి ఆర్ పి లు సౌందర్య శారద సి సి లు కవిత దానయ్య సంపదయ్య శ్రీనివాస్ అన్ని గ్రామ సంఘాల్లోని వివో ఏ లు వివో ఓబిలు పాల్గొన్నారు.

# వరంగల్ I డిపోలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం

**నవంబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఆదేశానుసారం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు ఆర్టీసీలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ 1 డిపోలో ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ అధ్యక్షతన ఆర్టీసీ కార్మికులకు విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ముఖ్యంగా విజిలెన్స్ సిబ్బంది ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేయగా ఆర్టీసీ సిబ్బందికి డిపో మేనేజర్ ప్రతిజ్ఞ చేయించారు. 1) మేము నైతిక వ్యాపార పద్ధతులను ప్రోత్సహించి నిజాయితీ మరియు నిబద్ధత కలిగి సంస్కృతిని పెంపొందిస్తాము. 2) మేము ఎటువంటి లంచాలు ఇవ్వము, లేదా స్వీకరించము. 3) మేము పారదర్శకత బాధ్యత మరియు న్యాయ సమానత ఆధారంగా మంచి సంస్థ పాలనకు కట్టుబడి ఉంటాము. 4) వ్యాపార నిర్వహణలో సంబంధిత చట్టాలు, నియమాలు, మరియు అనుసరణ విధానాలను పాటిస్తాము. 5) మేము మా సిబ్బంది కోసం నైతిక నియమాన్ని స్వీకరిస్తాము. 6) మా ఉద్యోగులకు వారి విధులతో సంబంధమైన చట్టాలు, నియమాలు మొదలైన వాటిపట్ల అవగాహన కల్పిస్తాము. 7) మేము ఫిర్యాదుల పరిష్కారం మరియు విజిల్ బ్లోయర్ విధానాన్ని ఏర్పాటు చేస్తాము, తద్వారా వారి ఫిర్యాదులు మరియు మోసపూరిత చర్యలను నివేదించగలుగుతారు. 8) మేము భాగస్వాములము, మరియు సమాజం యొక్క హక్కులు ప్రయోజనాలను రక్షి స్తాము. 9) నా జీవితంలోని అన్ని రంగాల్లో నీతిని, మరియు చట్ట పరమైన విధానాలను అనుసరిస్తాను. 10) లంచం ఇవ్వను, లంచం స్వీకరించను. 11) అన్ని పనులను నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహిస్తాను. 12) ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తాను. 13) నా వ్యక్తిగత ప్రవర్తనలో నిజాయితీ మరియు నిబద్ధతతో ఇతరులకు ఆదర్శంగా ఉంటాను. 14 ) ఏదైనా అవినీతి ఘటన తెలిసినప్పుడు దానిని సంబంధిత అధికార సంస్థకు నివేదిస్తాను. పై విధంగా వరంగల్ 1 డిపోలో డిపో మేనేజర్ పుష్పాల అర్పిత విజిలెన్స్ సిబ్బందికి ఆర్టీసీ సిబ్బందికి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఎఫ్ సమద్, ట్రాఫిక్ సూపర్వైజర్ కొండి రవీందర్, సెక్యూరిటీ హెడ్ నిస్టేబుల్ ఎస్.ఎన్.రావు, మెకానికల్ సూపర్వైజర్లు, కంట్రోలర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, డిఎం ఆఫీస్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.



# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**హసన్ పర్తి, నవంబరు 1, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండలంలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ కేయూ పోలీసులకు చాలెంజ్ విసిరిన సిండే అరుణ్ కుమార్(25) అనే దొంగను శనివారం చేయు పోలీసులు పట్టుకున్నట్లు ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ తెలిపాడు. డిగ్రీ పూర్తయిన వెంటనే ఇంటికి వెళ్లి సంవత్సర కాలం పాటు ఇంటి వద్దనే ఉన్న అరుణ్ కుమార్ ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం మళ్లీ 2023లో హనుమకొండకు చేరుకున్నాడు. ప్రిపరేషన్ సమయంలోనే బెట్టింగులకు అలవాటై అప్పులు చేశాడు. అప్పులను తీర్చుటకు దొంగగా మారి పగలంతా తాళాలు వేసి ఉన్న పిల్లను పరిశీలించి రాత్రి సమయంలో దొంగతనాలు చేసేవాడు. ముఖ్యంగా గోపాలపురం, భీమారం ప్రాంతాలలో చోరీలకు పాల్పడేవాడు. ఇతడు సుమారు పది కేసుల్లో 40 గ్రాముల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి ఆభరణాలు, 56, 400 రూపాయలను దొంగిలించినట్లు ఒప్పుకొని మొత్తంగా సుమారు 6 లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను నగదును స్వాధీనపర్చుకున్నట్లు సిఐ తెలిపాడు. ఈ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్సై పి శ్రీకాంత్, కే నవీన్ కుమార్, క్రైమ్ సిబ్బంది రాజశేఖర్, జితేందర్, అహ్మద్ పాషా లకు సహకరించిన సిసిఎస్ వరంగల్ సిబ్బంది టీ మధు బి చందులను ప్రత్యేకంగా అభినందించాడు.

# ప్రైమరీ విద్యార్థుల అవగాహన పర్యటన

**ఐనవోలు,ప్రభాతవార్త,**

ఫైండర్ పాఠశాల ప్రీప్రైమరీ వి ద్యార్థులు శనివారం సమా జంలో ముఖ్యమైన సేవలపై అవగాహన కలిగించడానికి ఒక విద్యా పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూప ర్ మార్కెట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్యాంక్ మరియు పెట్రోల్ బంక్ లను సందర్శించారు. సూపర్ మార్కెట్లో విద్యార్థులు నిత్యావసర వస్తువులు ఎలా కొనుగోలు చేస్తారు, బిల్లింగ్ ప్రక్రియ ఎలా జరుగుతుంది అనే విషయాలను నేర్చుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, నర్సులు ప్రజలకు ఎలా సేవలు అందిస్తారో తెలుసుకున్నారు. బ్యాంకులో డబ్బును ఎలా ఆదా చేస్తారు, దాన్ని ఎలా భద్రపరుస్తారు అనే విషయాలను గమనించారు.

## ఆగమాగం అయిన పంట ఆదుకునే వారే లేరా

రామన్నపేట, నవంబర్ 1 ప్రభాతవార్త,

నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు, వరదలతో చేతికందివచ్చిన పంట పూర్తిగా నీళ్లపాలౌతోందనీ,కళ్లముందే రైతులు ఆరుగాలం కష్టం నీళ్లపాలౌతుంటే ఏమీచేయలేని దయనీయ పరిస్థితి కంటతడి పెట్టిస్తుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరి పని వర్షాల కారణంగా రైతాంగానికి తీరని కష్టం ఏర్పడుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పంటను ఎలా కాపాడుకోలో తెలియక దిక్కుతోచని పరిస్థితులు నెలకొనడంతో రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జనపల్లి గ్రామానికి చెందిన రైతు నక్క యాదయ్య వ్యవసాయ పొలం సుమారుగా చేతికొచ్చిన వంట రెండు ఎకరాల వరి పొలం నీట మునిగిపోవడంతో సదరు రైతు యాదయ్య అప్పుచేసి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న తరుణంలో అకాల వర్షం తోటి పంట నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందని ,ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో రైతు గగ్గోలు పెడుతూ నీట మునిగిన చేను పోను మిగతాదైనా



చేతికొస్తుందేమోనంటూ,ఉన్న కాస్త పొలంలో వరి పైరు నీటిలో తేలాడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను గుర్తించి తగు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతుల తరపున యాదయ్య వేడుకున్నారు.

## ధాన్యాన్ని రాశిగా పోసిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల గ్రామం వద్ద జాతీయరహదారిపై బ్లాక్ స్పాట్స్ ను, రోడ్డు ప్రమాద స్థలాలు, భద్రత చర్యలను పరిశీలించడానికి వచ్చిన జిల్లా ఎస్పీ నరసింహా రైతులతో కొంతసేపు ముచ్చటించారు.ధాన్యాన్ని రాసి పోశారు. ఒక రైతుగా ఉన్న అనుభవం కెమెరాకు చిక్కింది.ధాన్యం పోగు చేస్తున్న రైతుతో ఎస్పీ నర్సింహా ముచ్చటించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. వ్యవసాయంలో మంచి రకమైన ధాన్యాన్ని ఎంచుకుని మంచి దిగుమతి పొందాలి, విత్తనాల కొనుగోలు ధాన్యం అమ్మకాల విషయంలో ఎక్కడ కూడా దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఎస్పి వెంట డి.ఎస్.పి ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్సైబాలు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# లోక అదాలత్ ప్రచార గోడ పత్రిక ఆవిష్కరణ

కక్షి దారులు రాజీ పడి కేసులు పరిష్కరించుకోవడమే రాజీమార్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

భువనగిరి రూరల్ నవంబర్ 1 ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు ఆధ్వర్యంలో జిల్లాలోని న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకు,వివిధ ఆర్థిక సంస్థల యజమానులు , మధ్యవర్తిత్వ న్యాయవాదులతో నవంబర్15న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ పడదగు క్రిమినల్ కేసుల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల న్యాయమూర్తులు లోక్ అదాలత్ భాగంగా ఎక్కువ మొత్తంలో పరిష్కారమయ్యే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కక్షి దారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి ముక్తిదా,ఇంచార్జి కార్యదర్శి యం ఉషశ్రీ లు మాట్లాడుతూ క్రిమినల్ కేసులు 1147 రాజీ పరిష్కారానికి గుర్తించబడ్డాయని, ఇందులో 71 చెక్ బౌన్స్ కేసులు ఉన్నాయని వాటిని పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్యాంసుందర్ మాట్లాడుతూ న్యాయవాదులు కేసుల పరిష్కారానికి ఎక్కువ చొరవ చూపాలని తెలిపారు. జనరల్ సెక్రటరి బొల్లేపల్లి కుమార్ మాట్లాడుతూ కేసులు రాజీ చేసుకొనే వెసులుబాటు , హక్కు కక్షి దారులకు ఉందని, పరిష్కారంలో న్యాయవాదుల సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రత్యేక లోక్ అదాలత్ ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమములో గుట్ట ఏసిపి శ్రీనివాస నాయుడు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె.భూపాల్ రెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ బి.వెంకటేష్, సహాయ న్యాయ సేవ న్యాయవాదులు ఎన్.రాజశేఖర్, నాగరాజు, సాయి శ్రీనివాస్, సరిత మరియు బ్యాంక్ అధికారులు, జిల్లా సమాచార శాఖ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

మోతె నవంబర్ 1 ప్రభాతవార్త.



.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోతె మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకన్న, మోతె మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పందిల్లపల్లి పుల్లారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు అర్వపల్లి గణేష్, సీనియర్ నాయకుడు రాంరెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బకాయిల భారం

**అన్నదాతలకు తప్పని శాపం**

**ఏళ్లుగా అందని హమాలి చార్జీలు కోట్లలో పేరుకుపోతున్న బకాయిలు**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

రైతు కష్టపడి పండించిన ధాన్యాన్ని మార్కెట్ యార్డులకు తీసుకెళ్తాడు. గంటల తరబడి వరుసల్లో నిలబడి, వర్షం ఎండా తేడా లేకుండా తన త్యాగంతో అన్నం పండిస్తాడు. కానీ కొనుగోలు అనంతరం వస్తున్న "బకాయిల భారం" ఇప్పుడు రైతు భుజాలపై మరో శాపంగా మారింది.

### ఏళ్లుగా నిలిచిపోయిన హమాలి చార్జీలు

..ధాన్యం కొలిచే సమయంలో రైతుల తరపున పనిచేసే హమాలీలకు చెల్లించాల్సిన చార్జీలు ఏళ్లుగా పెండింగులోనే ఉన్నాయి. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్ముకోకుండా అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించింది. లక్ష్యం ఎంతో మంచిదైనప్పటికీ ఎంతోమంది నేతలు మారుతున్న ఏళ్ల తరబడి నుండి రైతులకు దక్కాల్సిన హమాలి చార్జీలు మాత్రం దక్కడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారు 70 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకుపోయాయని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018 19 సంవత్సరంలో 39 లక్షల 46 వేల 679 కింటాల ధాన్యాన్ని ఖరీదు చేస్తే అందుగ్గాను క్వింటాలకు రూపాలు ఐదు రూపాయల 20 పైసల చొప్పున 5 కోట్ల 13 లక్షల 6వేల,834 రూపాయలు రైతులకు హమాలి చార్జీల కింద చెల్లించాల్సి ఉంది.2019 20 సంవత్సరములో 52 లక్షల పదివేల 150 క్వింటాల ధాన్యాన్ని ఖరీదు చేస్తే 6 కోట్ల 77 లక్షల 31వేల 955 రూపాయలు హమాలి ఛార్జీలు చెల్లించాల్సి ఉంది. ,2020-21 సంవత్సరములో 70 లక్షల 66వేల,763 క్వింటాల ధాన్యాన్ని ఖరీదు చేస్తే 9 కోట్ల 18 లక్షల 67,వేల921 రూపాయలు హమాలి చార్జీలు చెల్లించాల్సి ఉంది ..2021-22 సంవత్సరములో 49 లక్షల 6,వేల684 కింటాల ధాన్యాన్ని ఖరీచేస్తే 6 కోట్ల 37 లక్షల 86 వేల ఎనిమిది వందల తొంభై రెండు రూపాయలు హమాలి చార్జీల కింద రైతులకు చెల్లించాల్సి ఉంది .2022 23 సంవత్సరములో 66 లక్షల 95 వేల 466 క్వింటాల ధాన్యాన్ని ఖరీద్ చేస్తే 8 కోట్ల 70 లక్షల 41 వేల 63 రూపాయలు రైతులకు హమాలిచార్జీలు చెల్లింపులు జరగాల్సి ఉంది,2023 24 సంవత్సరంలో 56లక్షల 25 వేల చింతల ధాన్యాన్ని ఖరీదు చేస్తే హమాలి చార్జీల కింద ఏడు కోట్ల 31లక్షల 25 వేల 26 రూపాయలు చెల్లించాల్సి ఉంది,2024 25 సంవత్సరాల్లో నాలుగు కోట్ల 41 లక్షల,58వేల139 క్వింటాళ్ల ధాన్యాన్ని ఖరీదు చేస్తే 57 కోట్ల 40 లక్షల 55వేల,814 రూపాయలు హమాలి చార్జీల కింద చెల్లించాల్సి ఉంది . యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏడు కోట్ల 76 లక్షల 8వేల 885 క్వింటాల ధాన్యాన్ని రైతుల నుంచి ఖరీదు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకుగాను సుమారుగా 100 కోట్ల రూపాయలను హమాలి చార్జీల కింద రైతులకు చెల్లించాల్సి ఉంది . అదే ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2019 20లో 9.45 కోట్లు ,202021 సంవత్సరంలో 9.96 కోట్లు ,2021 22 సంవత్సరంలో 8.85 కోట్లు ,2022 23 సంవత్సరంలో 8.46 కోట్లు "2023 24 సంవత్సరంలో 9.25 కోట్లు ,2024 25 సంవత్సరంలో 10.40 కోట్ల చొప్పున హమాలి చార్జీలను రైతులకు చెల్లించాల్సి ఉంది .ప్రతి సారి మాకు హామీలు మాత్రమే ఇస్తున్నారు. కానీ మా కష్టానికి చెల్లింపులు మాత్రం రావడం లేదని పలువురు రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

### రైతులకు నిరాశే...

ధాన్యం కొనుగోలు, రవాణా, మిల్లులకు తరలింపు వంటి ప్రక్రియలలో పాలుపంచుకున్న కూలీలు, ట్రాక్టర్ యజమానులు, హమాలీలు నెలల తరబడి డబ్బు కోసం ఎదురుచూస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత పెరిగిపోయిందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

### పాలనా లోపాలపై విజిలెన్స్ దృష్టి..

ఇటీవల విజిలెన్స్ విభాగం చేసిన ప్రాథమిక పరిశీలనలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం, ఆర్థిక వ్యవహారాల్లో అవ్యవస్థ బయటపడినట్లు సమాచారం. అయితే దానికి తగిన చర్యలు మాత్రం ఇంకా కనిపించడంలేదు.

### రైతు సంఘాల హెచ్చరికలు..

ఈ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, లేకుంటే జిల్లావ్యాప్తంగా ఆందోళన ప్రారంభిస్తామని రైతు సంఘాలు హెచ్చరించాయి. "మేము పంట పండించడమే కాకుండా, బకాయిల కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం మా వృత్తి కాదని,. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రస్తుతం బకాయిల భారం రైతు భుజాలపై తాకట్టు పడిన పరిస్థితి. పంట పండించడమే కాకుండా, చెల్లింపుల కోసం పోరాడాల్సిన స్థితి ఏర్పడడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనం పలువురు రైతు సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

## బాగా చదువుకుంటేనే మంచి భవిష్యతు

అదనపు కలెక్టర్ భాస్కరరావు

బీబీనగర్, నవంబర్ 1 ప్రభాతవార్త:



బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, అశ్రద్ధ చేయకుండా అందరూ బాగా చదువుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కల్పిస్తున్న మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. వసతి, ఆహార నాణ్యత, విద్యార్థుల సమస్యలు తనిఖీలో పరిశీలించారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై వసతి గృహంలో ఏమైనా ఇబ్బందులు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గార్లపాటి సురేష్ రెడ్డి ఉన్నారు.